జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 24 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 169 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సల్వాజుడుంపై తీర్పు సుప్రీంది మాత్రమే

**ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**

న్యూఢిల్లీ,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం

మిగతా1 2లో..

## భారత్‌కు హైదరాబాద్ గేట్‌వే

- హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్
- ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కేటీఆర్ ఆఫర్

హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం

మిగతా 2లో..

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

- పాక్, అమెరికా బంధంపైనా కామెంట్స్
- ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్



న్యూఢిల్లీ,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని

మిగతా 2లో..



# ఏం జరగబోతుంది?

## స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

### ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ

### ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బీఆర్ఎస్

హైదరాబాద్,ఆగస్ట్ 23(ప్రజాజ్యోతి): సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతుందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీ-సుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు

మిగతా 2లో..

## టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నా..

- సీఎం రేవంత్‌ను మాత్రం కలిశా
- నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల,ఆగస్ట్ 23(ప్రజాజ్యోతి): టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను

మిగతా 2లో..

## పక్కాగా ప్లాన్..

- బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..
- అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు
- వివరాలు వెల్లడించిన సీపీ అవినాష్ మహంతి
- సహస్ర తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తత
- కేసును తప్పదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం
- హంతక బాలుడిని ఉరితీయాలని డిమాండ్




హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో

మిగతా 2లో..



## యూరియాకోసం రైతుల అగచాట్లు

- క్యూలైన్లలో పడుతున్న తిప్పలు
- పాలమూరులో సొమ్మసిల్లిన రైతు

హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్వయంగా ఆ రైతును అంబులోకి ఎక్కించారు.

## 5లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చించిన ఈటల



హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు.

మిగతా 2లో..

## అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
నేడు మఖ్దూం భవన్‌కు సురవరం భౌతిక కాయం

హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి

మిగతా 2లో..

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన

మిగతా 2లో..

## స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం?

### పీసీసీ కోర్ కమిటీలో నేతల అభిప్రాయం

### స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చించిన కమిటీ



హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ- సభ్యుల సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు- సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు- సమాచారం.

## తక్షణం యూరియా సరఫరా చేయండి

### ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల



హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని

మిగతా 12లో..

## యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్23(ప్రజాజ్యోతి): రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

## సల్వాజుడుంపై తీర్పు సుప్రీంది మాత్రమే

చేశారు.కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ-. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు- ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు- గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్ఎస్ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శతృవులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## 5లక్షలతో పేదల ఇంటి నిర్మాణం
# అసాధ్యం



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు.

ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# ఏం జరగబోతుంది?

ఎదుర్కొంటు-న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ-సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

### టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నా..

సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ-స్ పంపారని తెలిపారు. నోటీ-స్‌పై న్యాయనిపుణులతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి కూడా నోటీ-సులు ఇచ్చే అవకాశం ఉంది.

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు.

# పక్కాగా ప్లాన్..

చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు



చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు. కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే బంధువులు, స్థానికులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు- చేసుకుంది. సహస్ర తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోదించారు. కూతుర్ని హత్య చేసినట్లు- ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలని సహస్ర తల్లి వాపోయింది. ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

## అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది. సుధాకర్‌రెడ్డి (83) భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ నుంచి మఖ్దూం భవన్‌కు తరలించనున్నట్లు- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూం భవన్‌లో భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు- తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా

గెజిట్ నెం.118/2025
సంఖ్య.బి2/537/2025 తేది: 06-08-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.4.38 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-73 (MJR-15/MIR-1) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ॥ 4.38 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-73 (MJR-15/MIR-1) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింద ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము:పోతిరెడ్డిపల్లి మండలం:కల్వకుర్తి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం. / ఎస్‌సి నెం. | పట్టా/ ఇనాం etc. | భూ వర్గీకరణ మెట్ట/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 143 | పట్టా | మెట్ట | 1.00 | [illegible] | 142 | 145 | 140 | 144 | [illegible] | [illegible] | [illegible] | 1.00 |
| 2 | 144 | పట్టా | మెట్ట | 1.13 | [illegible] | 141 | 145 | 143 | 139 | [illegible] | [illegible] | [illegible] | 1.13 |
| 3 | 145 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] | 144 | 146 | 143 | 138 | [illegible] | [illegible] | [illegible] | 0.16 |
| 4 | 138 | పట్టా | మెట్ట | 0.39 | [illegible] | 139 | 137 | 145 | 146 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 5 | 139 | పట్టా | మెట్ట | 1.10 | తండ్రి ముత్యాలు(1.10) కొండపల్లి చిన్న జములు తండ్రి ముత్యాలు కొండపల్లి పెద్ద జములు తండ్రి ముత్యాలు కెంగారి బాలబుచ్చయ్య తండ్రి చుక్కయ్య కెంగారి ఎల్లమ్మ భర్త పర్వతాలు కెంగారి రమేష్ తండ్రి కృష్ణయ్య | 140 | 138 | 144 | 138 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | మొత్తము | ఎ 4.38 గు॥ | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.510/LA/PP/Advt/Pub/2025-26


## భారత్‌కు హైదరాబాద్ గేట్‌వే

ఏర్పాటు- చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన క్షూ।ఆఒ ఈఊక్ష సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు- చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా,అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్ లాంటి అనేక గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం, భారతదేశానికి ఆఒ రాజధానిగా రాష్ట్రం మారడానికి అనేక సాహసోపేతమైన చర్యలు తీసుకుందని వివరించారు.

## పలు గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు





**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం జరిగిన హెల్త్ క్యాంపులను ఇందిరమ్మఇండ్ల నిర్మాణాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిక్యాల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో టీం సందర్శించారు ఈ సందర్భంగా దివార్పూర్ నిర్వచింతల్ రంగాపేట్ కొలాంగూడ గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఉచిత మందులు అందజేసారు ఆయా గ్రామాల్లో మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో లబ్ధిదారులను కలిసి ఇళ్ల నిర్మాణాలు ఎంత మేరకు చేశారు అడిగి తెలుసుకున్నారు ఈ మేరకు ఆన్లైన్లో వారి పేర్లను నమోదు చేశారు మంజూరి పత్రాలు అందజేసిన లబ్ధిదారుల మార్కౌట్ చేసి త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు కారోబార్లు మండల ఆపరేటర్ సాగర్, దివ్య భోజన్న దేవేందర్ రెడ్డి హనుమంతు మహేష్ లతోపాటు ఆశ వర్కర్లు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## వాన రోడ్లను చిత్తరువును చేసింది

### నిర్మల్ రోడ్లన్నీ గుంతల మయం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23, (ప్రజాజ్యోతి) :** వాన కురిస్తే ఆనందమే కాని వానపడితే నిర్మల్ రోడ్లన్నీ చిత్తరవవుతాయి.పట్టణంతో పాటు పలు పల్లెల రహదారులన్ని గుంతలమయం అయి ప్రయాణం సంకటంగా మారుతుంది. వాహనచోదకులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని ప్రియదర్శిని నగర్ ,ఇందిరానగర్, శ్రీనగర్ తో పాటు పలు కాలనీల ప్రధాన ,అంతర్గత రోడ్లు గుంతలమయం అయ్యాయి. అక్కాపూర్, నీలాయిపేట, తదితర గ్రామాల రోడ్లు అధ్వాన్నంగా మారాయి. పట్టణంలోని కూరగాయల మార్కెట్టు వర్షం కురిస్తే నడవరాని పరిస్థితి ఎదరవుతుంది. అధికారులు వెంటనే స్పందించి రోడ్లు మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## మట్టి ఎద్దుల మహా సంబరం రైతన్నల సంతోషం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రజలు
- కోలాటాలు నృత్యులతో ఊరేగింపులు
- బజార్హత్నూర్ మండల ప్రాంతంలో కొనసాగుతున్న సాంప్రదాయం



**బజార్హత్నూర్ ప్రజాజ్యోతి ఆగస్టు 23 :** బజార్హత్నూర్ మండలం కేంద్రంలో శనివారం మట్టి ఎద్దుల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. మట్టి ఎద్దులకు ప్రత్యేక పూజలు చేసి పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. మట్టితో భారీ ఎద్దులను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ వీధుల గుండా యువకులు కోలాటాలు వేస్తూ ఊరేగింపు నిర్వహించారు. పవిత్రంగా విశేష పూజలు చేశారు మట్టి ఎద్దులను తల మీద పెట్టుకొని భక్తిశ్రద్ధలతో హనుమాన్ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ సునీల్ రెడ్డి.గ్రామ పెద్దలు. రైతులు. యువకులు. మహిళలు. పలు పార్టీ నాయకులు. గ్రామస్తులు మట్టి ఎద్దుల పండుగ ఘనంగా నిర్వహించారు. అనంతరం బజార్హత్నూర్ మండల ఎంపిడిఓ మామిడి ఆకుల తోరణం కట్ చేసి ఉత్సవాన్ని ముగింపు పలికారు ఎంపీడీఓ మాట్లాడుతూ మండల ప్రజలు రైతులు సుఖశాంతులతో ఉండాలని కోరారు.

## వాగు దాటి.. వ్యాక్సిన్ వేసి



**బోథ్, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండలంలోని నాగపూర్ గ్రామంలో శనివారం దన్నూరు బి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగపూర్ గ్రామ సమీపంలో మోకాళ్ళ లోతు వరకు నీళ్లు ఉన్న వాగును దాటి జై నూర్ పల్లె గిరిజన పిల్లలకు టీకాలను వేసి హౌరా అనిపించారు. అనంతరం ఇరు పల్లెల్లో గిరిజనులకు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వాగు దాటి వైద్య సిబ్బంది అందించిన సేవలకు ఇరు గ్రామాల గిరిజనలు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్ హెచ్ పి, సాయి ప్రియ, ఏఎన్ఎంలు,సవిత, కవిత, ఆశా కార్యకర్త, లక్ష్మీబాయి, పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకో వాలి ఎస్పై కమలాకర్

- దీజే పూర్తిగా నిషిద్ధం ఇతర వివిధ రకాల సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలి గణేష్ మండపాల నిర్వహకులకు సూచించిన సీఐ సంతోష్ కుమార్
- లక్కీ డ్రా, లాటరీలు వంటి అక్రమ కార్యకలా పాలు నిర్వహించే వారిపై కఠినచర్యలు,అవసరమై తే పీడి యాక్ట్ నమోదు చేస్తాం డిఎస్పి రామాను జం



**సిర్పూర్ టౌన్: ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎస్సై కమలాకర్ అధ్యక్షత న అన్ని వర్గాల ప్రజలకు పీస్ మీటింగ్ ఏర్పాటు చేసి న అరుణంలో ఈ సమావే శానికి సీఐ సంతోష్ కుమార్లతో కలిసి ముఖ్యఅతి థిగా పాల్గొన్న డిఎస్పి రామానుజాం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాసమావేశంలో ఎస్సై కమలాకర్ సీఐ సంతోష్ కుమార్, లతో కలసి డీఎస్పీ రామానుజాం మాట్లాడు తూ! రాబోయే గణేష్ నవరాత్రి వేడుకలు, మిలాద్ ఉన్ నబీ,దసరా వంటి పండుగలు ప్రశాంత వాతావరణంలో శాంతి యుతంగా నిర్వహించు కోవాలని డిఎస్పి రామాను జమ్ అన్నారు. లక్కీ డ్రా, లాటరీలు, బహుమతి పథకాలు వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. లాటరీ విధానం, లక్కీ డ్రా వంటి కార్యకలాపాలు పూర్తిగా చట్ట విరుద్ధమని, వీటి ద్వారా అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రమ లాటరీలు లేదా లక్కీ డ్రాలను నిర్వహించే నిర్వాహకులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, శాఖపర మైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. అదే విధంగా లాటరీలు,లక్కీ డ్రా పై నిషేధం ఉందని నిబంధనలను ఉల్లంఘించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని అవసరమైతే పీడి యాక్ట్ నమోదు చేయడం జరుగు తుందని హెచ్చరించారు. ఎక్కడైనా లాటరీలు లేదా లక్కీ డ్రాలు నిర్వహిస్తు న్నట్లు సమాచారం తెలిసి న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని అన్నారు.ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు విభాగం ఎల్ల ప్పుడూ కట్టుబడి ఉంటుం దని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని డిఎస్పి రామానుజాం అన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి - ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్




**దండేపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్( ఎన్ఎస్ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు, శనివారం రోజున దండపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో సమావేశం నిర్వహించారు, అనంతరం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా కూడా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో మాత్రం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు బకాయిలు విడుదల కాక అనేకమంది విద్యార్థులు చదువులు పూర్తి చేసినప్పటికీ సర్టిఫికెట్లు పొందలేక పోతున్నారని మండిపడ్డారు, అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని విద్యారంగానికి అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా చాలా వరకు సంక్షేమ వసతిగృహాల వార్డెన్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని చాలా వరకు వసతిగృహాలలో మెనూ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా 18నెలల నుండి ప్రతి నెల పదుల సంఖ్యలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ బారిన పడుతున్న కూడా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని అన్నారు, వెంటనే ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి సారించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ మెనూ పాటించని వార్డెన్లపై వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ నాయకులు శరత్,మహేష్,సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే ఎల్లమ్మ తల్లి,భవానీ మాత జాతర మహోత్సవం


- నందీశ్వరులా పొలాల అమావాస్య పండుగ మరుసటి రోజు ఈ జాతర ప్రతి ఏటా మహోత్సవం
- సరండి ఎల్లమ్మ తల్లి,భవానీ మాత జాతరకు వచ్చే భక్తజనులకు సౌకర్యాలు కల్పించాలి:సిపిఎం
- పోలీసులు జాతర మహోత్సవంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలి : సిపిఎం




**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** సరండి ఎల్లమ్మ తల్లి, భవానీ మాత జాతర మహోత్సవానికి అన్ని విధాలుగా అధికారులు సౌకర్యాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు, ఏర్పాటు చేయాలని , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దినకర్ డిమాండ్ చేశారు.వాంకిడి మండలం సరండి శివారులోని ఎల్లమ్మ తల్లి,భవానీ మాత ప్రతిష్ఠాత్మకంగా కొలువైన గుట్టపై కొలువుదీరి. ఉందని,ప్రతి ఏటా వచ్చే నందీశ్వరులా పొలాల అమావాస్య పండుగ మరుసటి రోజు జరిగే సరండి ఎల్లమ్మ తల్లి,భవానీ మాత జాతర మహోత్సవానికి వచ్చే భక్తజనులకు అన్ని విధాలుగా తగిన సౌకర్యాలను కల్పించక పోవడంతో జాతరకు వచ్చే భక్తకోటి జనులు,దుకాణాలు పెట్టుకునే వ్యాపారులు ప్రతి ఏటా సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ మాట్లాడుతూ.. ఎల్లమ్మ తల్లి, భవానీ మాత జాతర మహోత్సవానికి సౌకర్యాలు కల్పించాలడంలో అధికారులు ప్రతి ఏటా ప్రయత్నించిన విఫలమవుతున్నారని, ఆరోపించారు. సరండి గ్రామ శివారులోని గుట్టపై ఎంతో చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మకంగా కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి,భవానీ మాత గుట్ట కింద జాతర ప్రాంగణంలో ఎంతో వైభోత్సవంగా ప్రతి ఏటా లాగే కొనసాగనుందని, పేర్కొన్నారు.ఈ జాతర మహోత్సవం ఎల్లమ్మ తల్లి,భవానీ మాత జాతర ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుతుందని, గ్రామస్తులు, స్థానికులు, భక్తులు తెలిపారన్నారు. ఈ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి రెండు రాష్ట్రాలు అయిన తెలంగాణ, మహారాష్ట్రల సరిహద్దుల భక్తజనులు మొక్కులు తీర్చుకొనేందుకు, మొక్కులు నెరవేరేందుకు. అతి పెద్ద సంఖ్యలో తండోపతండాలుగా ఎల్లమ్మ తల్లి,భవానీ మాత దర్శనానికి భక్తులు పోటెత్తుతారన్నారు.ఈ జాతర మహోత్సవానికి ఎలాంటి భక్తజనులకు అసౌకర్యాలు లేకుండా,తగిన సౌకర్యాలు కల్పించాలని, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. సరండి ఎల్లమ్మ తల్లి,భవాని మాత జాతర మహోత్సవానికి వచ్చే భక్తజనులు తల్లిని దర్శించికుని, జరిగే జాతర మహోత్సవాన్ని కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో తిలకించి,తమతమ ఇండ్లకు క్షేమంగా చేరుకోవాలని కోరారు.

## ఇండ్లపట్టా కొరకు అదనపు కలెక్టర్‌కు విజ్ఞప్తి





**నస్పూర్/మంచిర్యాల రూరల్ ఆగష్టు 23(ప్రజాజ్యోతి) :** నస్పూర్‌లోని భవన సముదాయాల కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యకు నస్పూర్ పట్టణ ప్రజలు ఇండ్ల పట్టా కొరకు దరఖాస్తు అందజేశారు.ఈసందర్భంగా ప్రజలు మాట్లాడుతూ జీవో 76 కింద గత ప్రభుత్వం ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు కొంతమందికి పట్టాలు అందజేశారు. మరి కొంతమంది ప్రజలు వారి ఆర్థిక స్థితిగతులు ఇబ్బందుల్లో ఉండడం వలన వారు జీవో 76 కింద ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించలేదు. సుమారు 1000 వెయ్యి మంది ఇండ్ల యజమానులు దరఖాస్తు చేసుకోలేదు. బాబా టెంపుల్ ఏరియా,కృష్ణ కాలనీ, సుందరయ్య కాలనీ ప్రజలు వారి సమస్యను మాజీ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావుకు తెలుపగా వారు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఆ సమయంలో ఈ ప్రాంతంలోనే ఆర్ కె -6 ఓపెన్ కాస్ట్ ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. కానీ కాలక్రమేణా సింగరేణి యాజమాన్యం జరిపిన సాయిల్ టెస్ట్ తదుపరి ఈ భూమిలో ఎలాంటి ఓపెన్ కాస్ట్ ఏర్పడడం లేదని సమాచారం అందిందని ప్రజలు తెలిపారు. అందువల్ల మా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని మాకు న్యాయం చేయాలని ప్రజలు కలెక్టర్‌ను కోరారు.

## మస్కాపూర్ హై స్కూల్ విద్యార్థుల మట్టి వినాయకుల తయారీ

**ఖానాపూర్ ఆగస్టు 23(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ హైస్కూల్ విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను శనివారం తయారు చేశారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ వినాయకుల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పాటు ఆకర్షణీయంగా కనిపించే ప్రమాదకరమైన రంగులను వాడడంతో పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలుగుతుందని అన్నారు. భూగర్భ జలాలు, నదులు కలుషితం కాకుండా ఉండాలంటే మట్టి వినాయకులను మాత్రమే వాడాలని కోరారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణతో విద్యార్థులు తయారుచేసిన వినాయకులను వారి వారి ఇంటిలో పూజిస్తారని, మిగిలిన వాటిని ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ తయారీ కార్యక్రమంలో హెచ్ఎం బోనగిరి నరేందర్ రావు,కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘం, బిజెపి కుమ్మక్కయ్యాయి



**జన్నారం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ఎన్నికల సంఘము మరియు బిజెపి కుమ్మక్కయ్యాయని ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకుడు సోహైల్ షా ఆరోపించారు. ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకుడు సోహైల్ షా మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బిజెపి మరియు కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓట్లు చోరీ చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత కొన్ని రోజులుగా ఓట్లు చోరీ జరుగుతున్నాయని అనేక సందర్భాల్లో నిరసన చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని అన్నారు. ఇట్టి విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంతకాలతో కూడిన పోస్ట్ కార్డ్ ద్వారా రాష్ట్రపతికి పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసి ఉల్లా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి ,మోహన్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్, మున్ను ,ముత్యం రాజన్న,లావణ్య, నాగేష్, మార్పుకోల తిరుపతి,యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మండల అధ్యక్షులు దాసరి గణేశ్, మంద రాజేష్, జహీరోద్దీన్,వినీత్ పటేల్,ఎన్. ఎస్.యూ,ఐ మండల అధ్యక్షులు సాయినాయక్తదితరులు పాల్గొన్నారు

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత...



**జన్నారం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** మండలంలోని పొనకల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోడూరి శేఖర్ కుటుంబానికి పూర్ణచందర్రావు పౌండేషన్(పి.సి.ఆర్) ఆధ్వర్యంలో శనివారం 50 కిలోల బియ్యన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆడుకోవడానికి పి.సి.ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, రవీందర్ రావు, ఫౌండేషన్ సభ్యులు పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మూల భాస్కర్ గౌడ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జ్ అధికారి! సమస్యలకు పరిష్కారమెల?




**మంచిర్యాల రూరల్, ఆగష్టు 23 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలోని సహాయ కార్మిక లేబర్ కమిషనర్ ఇన్చార్జిగా మన జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ, పెద్దపల్లి జిల్లాలో రెగ్యులర్ సహాయ కార్మిక లేబర్ కమిషనర్గా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండు జిల్లాల్లో ఒకే అధికారి విధులు నిర్వర్తించడం వలన కొంత మేరకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి, ఇన్చార్జి అధికారి కార్యాలయానికి ఎప్పుడు విచ్చేస్తారని, వారి కార్యాలయ ఉద్యోగులకు సైతం తెలియకపోవడం ఆశ్చర్యకరం. మంచిర్యాల జిల్లా ప్రాంతం పారిశ్రామిక జిల్లాగా పేరొందింది. జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు వేల సంఖ్యలో పనులు చేసుకుంటారు. జిల్లా కేంద్రంలో 3 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పోస్టులు ఉన్న ప్రస్తుతం అధికారులు లేరు. బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ దరఖాస్తుదారుడి నుండి 30 వేలు లంచం తీసుకుంటూ ఈ మధ్యకాలంలోనే అనిశా అధికారులకు చిక్కారు. మంచిర్యాల సర్కిల్ కి చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించిన అధికారి ఇన్చార్జి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా కాగజ్ నగర్ లో సైతం విధులు నిర్వర్తించేవారు. ఆయన కూడా కాసులకు కక్కుర్తి పడి అనిశా అధికారులకు చిక్కారు. ప్రస్తుతం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఒక్కరు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లా ప్రాంగణంలో ఉన్న మూడు పోస్టులలో ఒకే అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విధులు నిర్వర్తించడం తలకు మించిన భారమైన తప్పక విధులు నిర్వర్తిస్తున్నారు. మూడు సర్కిల్ కు చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులకు నాణ్యమైన సేవలు అందడం కష్టతరమైనదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేత



**ఆదిలాబాద్ టౌన్, ప్రజాజ్యోతి 23 :** ఆదిలాబాద్‌లో అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అదిలాబాద్ మండల్, మావల మండల్,ఆదిలాబాద్ అర్బన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను అంద జేస్తామని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య మాట్లాడుతూ ఇంది రమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్ బిల్లు, అన్ని సంక్షేమ పథకాలు కాంగ్రెస్తోనే సాధ్యమని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అర్హులైన ఒక్కరికి కూడా ఇళ్లు ఇవ్వలేదన్నారు. ఇల్లు అనేది ప్రతి పేదవారి కల అన్నారు. అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను విడుతల వారీగా అందజేస్తా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి అదిలాబాద్ మండల అధ్యక్షుడు బంతిపెల్లి దయాకర్, పలువురు నాయకులు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

– వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట) ను ఎంతో ఆహ్లాద భరితంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మినీ ట్యాంక్ బండ్ పై 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మెయిన్ గేట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అధునాతనంగా నిర్మించే ఈ మెయిన్ గేట్ నిర్మాణంతో ట్యాంక్ బండ్ ఎంత శోభాయమానంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పాకనాటి కృష్ణయ్య, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్ట అందుకున్న సుధారాణి

– ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84 స్నాతకోత్సవం




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 23:** గవర్నర్ సమక్షంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్ట అందుకున్న కే.సుధారాణి జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం యక్తాపూర్ గ్రామంకు చెందిన కే.సుధా రాణి ఎం.యేసుపు ఎం.భాగ్యమ్మల మూడో కుమార్తె ఆమె మేలచెరువు గ్రామంలో ప్రాథమిక విద్య గద్వాల్ లో పదవ తరగతి పూర్తి చేసి రాయలసీమ యూనివర్సిటీలో డిగ్రీ మరియు ఉస్మానియా యూనివర్సిటీ లయోలా కాలేజీలో పీజీ పూర్తి చేశారు జెనెటిక్స్ బయోటెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ ఏ. రోజా రాణి పర్యవేక్షణలో క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్స్ట్రాక్ట్ ఫర్ యాంటీ ఎపిలెప్సీ యాక్టివిటీ ఆఫ్ ఆకలిఫా ఇండికా అనే పరిశోధన అంశంపై పరిశోధనలు చేశారు.కే సుధా రాణి మాట్లాడుతూ ఎపిలెప్సీ వ్యాధిని తగ్గించడానికి భారత దేశంలో ఉండే ఔషధ మొక్కలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు భవిష్యత్ లో ఇంకా ఎపిలెప్సీ వ్యాధి పై పరిశోధనలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని తన లక్ష్యం అని డాక్టర్ కే.సుధా రాణి తెలిపారు డాక్టరేట్ సాధించడానికి తన తల్లి దండ్రులు కృషి మరువలేనిది అని డాక్టర్ కే.సుధా రాణి అన్నారు. డాక్టరేట్ గా పట్టపొందుకున్న సందర్భంగా సుధారాణిని తల్లి దండ్రులు మరియు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అభినందించారు.

## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమమే ప్రధానం

– ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్: (టౌన్) ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమమే ప్రధానమని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తెలకపల్లి,తిమ్మాజిపేట,తాడూర్ మండలాలకు చెందిన కుటుంబలకి %జవీ=ఖీ% చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధామని అందుకే,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే,వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, ఎలాంటి సమస్య వచ్చినా మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానని అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని అనారోగ్యంతో బాధపడుతున్న వారు,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మృతుడు సింగొట్టం నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** వాల్మీకి సంఘం మాజీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సింగొట్టం నాయుడు కుటుంబాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సింగొట్టం నాయుడు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో కాంట్రాక్టర్ గా పనిచేసేవాడని, కుటుంబానికి ఉన్న పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను సహాయ సహకారాలు అందజేస్తారని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ హైదరాబాద్ ముఖ్య కార్య నిర్వాహకుడు కేబీ నాయుడు, వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ భువనేశ్వరి శ్యామ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, దేవన్న నాయుడు, మైనార్టీ నాయకులు లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలపై ప్రజల విశ్వసం పెంచాలి

– ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 23 – ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా వైద్యులు స్థానికంగానే ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,ఔషధ నిల్వలు,వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగేవిధంగా సమయపాలనతో మెరుగైన వైద్య సేవలను అందించాలని,గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, స్థానికంగానే ఉండి రోగులకు మెరుగైన అందించేందుకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రోజువారీ ఓపి, ప్రసవాలు,సాధారణ ప్రసవాల వివరాలతో పాటు అంటువ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన మందులు సమృద్ధిగా ఉన్నాయని ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని, ముఖ్యంగా మహిళలు తరచూ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సమస్యలు ఉంటే వైద్య అధికారులను సంప్రదించాలని, వారు పరిష్కారం చూపుతారని అన్నారు.

# రైతులు మోతాదులోనే ఎరువులు వాడాలి

- ఎరువుల విక్రయాలపై కలెక్టర్ ఆకస్మిక తనఖీ
- రైతులకు యూరియా అందుబాటులో ఉంది
- ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 23 – ప్రజాజ్యోతి** రైతులు తగిన మొతాదు లోనే ఎరువులను వాడాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శనివారం అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునుంతల ఆగ్రో సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేసారు.ఈ సందర్భంగా యూరియా స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేసి యూరియా పంపిణీలో ఎటువంటి లోపాలు సహించబోమని హెచ్చరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఎరువులు అధికంగా వాడితే అనర్థమేనని, వ్యవసాయ శాఖాధికారుల సూచనలను పరిగణంలోకి తీసుకొని పొలాల్లో ఎరువులను మోతాదులోనే వాడాలని రైతులకు సూచించారు.ఎరువుల విక్రయాలను రైతులకు అవసరమైన మేరకు అందించాలని,ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాల నమోదు రిజిస్టర్ ను,గోదాంలోనిలువ ఉన్న స్టాక్ ను కలెక్టర్ పరిశీలించారు.రసాయన ఎరువులను అధికంగా వాడితే పంట దిగుబడులు తగ్గుతాయని,నేల దెబ్బతింటుందని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని,భూమి స్వభావం,పంట అవసరాలకు తగ్గట్టుగానే ఎరువును తగిన మోతాదులోనే వాడాఅని రైతులకు సూచించారు.రైతులకు సరిపడ యూరియా ఉన్నప్పటికీ కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైన మేరకు జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని,రైతులు తమ పంట పొలాలకు అవసరమైన మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని శాస్త్రీయ పద్ధతులను పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం

- సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు
- ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుంది
- సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి
- సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాలి
- సమాచార కమిషనర్ వైష్ణవి మెర్ల







**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓ లు, ఏపీఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో కమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. పి ఐ ఓ లు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పి ఐ ఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పి ఐ ఓ, ఏపీఐవో వివరాలు, అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజేసే 4(1)(బి) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లాల పర్యటన ద్వారా వాటిలో ఇప్పటివరకు 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు. వైష్ణవి మెర్ల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాల్సిన బాధ్యత పిఐఓల పైన ఉందని గుర్తు చేశారు. మొదటి 30 రోజుల్లో వారికి తప్పనిసరిగా రిప్లై ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ప్రతి సమాచార హక్కు దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, పి ఐ ఓ లు ఏపీఐవోలు, తదితరులు పాల్గొన్నారు.

## డిఫోర్‌సి వారి సిబ్బందితో ప్రత్యేక సమావేశం

– జిల్లా ఎస్పీ డి జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో(ప్రజా జ్యోతి) ఆగస్టు 23:** మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నాడు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో సైబర్ వారియర్స్ డి ఫోర్ సి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న సైబర్ వారియర్స్ వాళ్లందరూ పాల్గొన్నారు అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ వారియర్స్ విధుల ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ నేరాల నివారణ ప్రజలకు అవగాహన కల్పించడం సోషల్ మీడియాలో అనుమానాస్పద కంటెంట్‌పై నిఘా ఉంచడం డిజిటల్ ఫరెన్సిక్స్ సైబర్ ఇంటెలిజెన్స్ సేకరణ వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఒక్కొక్క సైబర్ వారియర్‌తో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అనుభవాలు పనితీరు గురించి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. అందువల్ల ప్రజలకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం. సైబర్ వారియర్స్ రెగ్యులర్‌గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి తెలిపారు. సైబర్ వారియర్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసి ఆర్.బి డి.ఎస్.పి రమణా రెడ్డి. సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్. హెడ్ కానిస్టేబుల్ ఎండి రియాజ్ అహ్మద్ సైబర్ వారియర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ నూతన సంఘం ఏర్పాటు



**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో శనివారము ప్రైవేటు ఎలక్ట్రికల్ సంఘం నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది అందుకుగాను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని సిఐటియు నాయకులు వేణుగోపాల్ తెలిపారు. అందుకు కోసం త్వరలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విష్ణుమూర్తి ఆంజనేయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత సమాజం కోసం

– విద్యుత్ అవగాహన సదస్సు

**నర్మెట్ట, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** నర్మెట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాల్గవ శనివారం "నో బ్యాగ్ డే" సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక విద్యుత్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం వేణు అధ్యక్షత వహించారు. విద్యుత్ శాఖ తరఫున %ఊస్త్రశ్రీఆఈ్పుఉ% నర్మెట్ట శాఖ గౌరవ శ్రీ పాము సుధాకర్, అసిస్టెంట్ ఇంజనీర్, శ్రీ రాజు, సబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ భూక్య బాలునాయక్, లైన్ ఇన్స్పెక్టర్, విద్యార్థులను స్థానిక విద్యుత్ ఉపకేంద్రం సందర్శన చేయించి, విద్యుత్ తయారీ నుండి వినియోగం వరకు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు. విద్యుత్ వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, ముఖ్యంగా పండుగ సీజన్‌లో వినాయక మండపాలు, నవరాత్రి ఉత్సవాల సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలను సరళంగా, ఆసక్తికరంగా వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సరైన ఉదాహరణలతో సమాధానాలు ఇస్తూ, వారిలో సురక్షిత విద్యుత్ వాడకం పై చైతన్యం పెంచారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ తరుపున శ్రీ జన్ను. స్వామి లైన్ ఇన్సిపెక్టర్.శ్రీ కిష్టయ్య (లైన్ మెన్), శ్రీ డి. సురేష్ (అసిస్టెంట్ లైన్మెన్), శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు. శ్రీమతి రాజ్య లక్ష్మి. ఆంజనేయులు, వేణుమాధవ్, శ్రీదేవి, సంధ్యా రాణి గార్ల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో శ్రద్ధ, ఆసక్తి, ఉత్సాహాన్ని రేకెత్తించింది. బాలు లైన్ ఇన్సిపెక్టర్ గారుమాట్లాడుతూ, "ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో సమాజ పట్ల బాధ్యత, ప్రమాద నివారణ చైతన్యం, సురక్షిత జీవనశైలి వైపు దారి చూపుతాయి" అలాగే అత్యవసర సమయం లో 1912 టోల్ ఫ్రి నెంబర్ కోసం సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. అలాగే "వినాయక మండపాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ భద్రతా సూచనలను వివరించే అవకాశం లభించింది" అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా తాత్కాలిక మండపాలలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉండే కారణంగా, భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకే 130 సవరణ బిల్లు

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జినాగయ్య



**తొర్రూరు, ఆగస్ట్ 23 (ప్రజాజ్యోతి) :** ప్రజా ప్రయోజనాల సంక్షేమం–సుపరిపాలన పేరుతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లు–2025 (130 వ సవరణ బిల్లు) ను ప్రతి పక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ను తీసుకు వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. తొర్రూరు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో రెండురోజుల పాటు నిర్వహించిన సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భారత దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఉద్దేశించిన నిరంకుశ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందే తప్ప,అవినీతి ని అంతమొందించడానికి కాదని ఘాటుగా విమర్శించారు.ప్రతిపక్షా నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్న ఈ ప్రతీకార రాజకీయ శకంలో ఈ బిల్లు కచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి, ప్రజాస్వామ్య ప్రమాణాలు పడిపోవడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.పెట్టుబడి దారుల అండతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కర్రె గుట్టలో విలువైన ఖనిజాలను కార్పోరేట్ సంస్థ లకు దాచిపెట్టడానికే ఆదివాసులకు అండగా ఉండి పోరాడుతున్న మావోయిస్టులను లక్ష్యం గా చేసుకుని బూటకపు ఎన్ కౌంటర్ లతో వందలాదిమందిని చంపారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి పక్ష పార్టీ లపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోని దేశ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు.అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రెండవ రోజు శిక్షణ తరగతులలో ముగింపు సందర్భంగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు క్షేత్ర స్దాయిలో సర్వే చేసి పోరాటాలు చేయాలని, శాఖలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, నాటి పోరాటంలో కమ్యూనిస్టు లు చేసిన పోరాటాలను వివరించాలని చెప్పారు. ముందుగా సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మృతి పట్ల శిక్షణ తరగతులలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,ఆకుల రాజు, జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, ధరావత్ యాకయ్య, గుడ్డేటి సాయి మల్లు, దొనకా దర్గయ్య, ఉమ్మగాని యాకయ్య, జితేందర్ రెడ్డి, గజ్జి రామ్మూర్తి, ఎండి నజీర్, అఫ్జల్ బీ, దొమ్మటి సోమయ్య, శైలజ, శంకర్, తిమిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

– ఎం ఈ ఓ ఏం ఐలయ్య

**నర్మెట, ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాల్లో మండల విద్యాశాఖ అధికారి.... నవభారత్ సాక్షరాతా కార్యక్రమం ఉల్లాస్‌లో భాగంగా నర్మెట్ట మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు వీవోఏలకు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి యం. ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధన ధ్యేయంగా అందరూ పనిచేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో నర్మెట్ట ఎంపిడివో, టాస్ అదికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలం వేణు, రిసోర్స్ పర్సన్స్ పవన్ రాజ్,దామోదర్ పాల్గొన్నారు..

## జనహిత పాదయాత్ర ఏర్పాటుపై ఉమ్మడి జిల్లా నేతలతో సమీక్ష

జిల్లా పార్టీ వ్యవహారాల ఇంచార్జ్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**రాయపర్తి ఆగస్ట్ 23 ప్రజాజ్యోతి :** ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో కాంగ్రెస్ జనహిత పాదయాత్ర ఏర్పాటు పై ఉమ్మడి జిల్లా నేతలతో సమీక్ష సమావేశ నిమిత్తం శనివారం జిల్లాకు విచ్చేసిన జిల్లా పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఘనంగా శాలువ తో సన్మానం చేసి స్వాగతం పలికిన ఎస్సీ డిపార్ట్మెంట్ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దబ్బెట రమేష్, టీపీసీసీ రాష్ట్ర కోకన్వీనర్ కందికట్ల రాజయ్య, రాష్ట్ర నాయకులు గబ్బెట బాబు రాజేష్ ఖన్నా, గంజి లక్ష్మణ్ నత్తి కోర్నేలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరభద్ర నక్షత్ర దీక్ష మాలవిరమణ







**భీమదేవరపల్లి ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో గత కొద్ది సంవత్సరాలుగా శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర దీక కొనసాగుతున్నాయి. అందులో భాగంగా 27 రోజులుగా మాలవేసిన స్వాములు ఇరుముడితో మాలవీరమణ చేశారు. శనివారం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ నందు శ్రావణ మాసం చివరి రోజు సందర్భంగా గురు స్వామి మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష మాల విరమణ కార్యక్రమం భక్తుల నడుమ కన్నుల వైభవంగా నిర్వహించారు. దీక్షా స్వాములు ఇరుముడి ధరించి కొండపై గల స్వయంభూ శివాలయాన్ని దర్శించి అక్కడ స్వామి వారికి ప్రత్యేక పూజలు ,పాలతో అభిషేకాలు నిర్వహించారు. మండలం లోని భద్రకాలీ సమేత శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి వారి 27 రోజుల నక్షత్ర దీక్ష మాల విరమణ సందర్భంగా శుక్రవారం స్వామి వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నక్షత్ర మాల విరమణ సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయం నుండి ఇరుముడితో ఇతర మాలాదర స్వాములతో కాలి నడకన స్వామి వారి నామస్మరణ చేస్తూ సాహసోపేతంగా కొత్త కొండ గుట్టపైకి కుటుంబ సభ్యులు ఎక్కి శివలిం గాన్ని దర్శించుకున్నారు.

దక్ష యాగం తదనంతరం తపోవనర్థం వీరభద్రుడు అతమలింగం రూపంలో వెలిసాడు అని శాస్త్ర ప్రవచనం..అందుకే భక్తులు సంవత్సరంలో ఒక్కరోజు పోలాల అమావాస్య సంద ర్భంగా కొండపై గల ఆత్మలింగానికి కాలి నడకన వెళ్లి పాడి పంటలు సమీవృద్ధిగా కలగాలి కాకతీయుల కాలం నుండి ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనువాయితి. అనంతరం ప్రత్యేక పూజలు చేసి 27 రోజుల నక్షత్ర మాల విరమణ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భద్రకాళి సమేత శ్రీ వీర భద్రస్వామి వారి శ్రావణ మాస 27 రోజుల నక్షత్ర దీక్ష దిగ్విజయంగా కొనసాగింది. ఈ దీక్ష సమయంలో భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది.. అందరికీ శుభం జరగాలని కోరుతూ సుఖ సంతోషాలతో మంచి వర్షాలతో పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండలని సర్వేజనా సుఖినోభవంతు అందరికీ మంచి జరగాలని మాల వేసాను అన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి.కిషన్‌రావు, పూజారులు, అధికారులు స్థానిక నాయకత్వం అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశారు..స్థానికులను ధన్యవాదాలు తెలియజేశారు. విశ్వాసం కలిగిన భద్రకాళి సమేత కోత్తకొండ వీర భద్ర స్వామి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి.. దేవాలయ అధికారులు 27 రోజులు మంచి పూజలు చేస్తూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు..ప్రాచీన కాలం నుండి కాకతీయుల కాలం నుండి కొలువైన ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం.

తెలంగాణ యావత్ రైతులు,ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్న అనంతరం మాల విరమణ స్వాములకు, హాజరైన భక్తులకు ఈ కార్యక్రమంలో మాజీ కార్యనిర్వాణాధికారి నిమ్మ సుదర్శన్ రెడ్డి, ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, అర్చకులు తాటికొండ వీరభద్రయ్య, దేవాలయ ముఖ్య అర్చకు లు,దీక్ష గురు స్వామి మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, సందీప్ శర్మ, శరత్ చంద్ర, శివకుమార్, రమేష్, గురు ప్రసాద్‌లు, సిబ్బంది, రవీందర్ ,శ్రీధర్, రాజేందర్‌లు, మండల కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## అబద్దాలు మాట్లాడటం మానుకో మంత్రి పొన్నం ప్రభాకర్

పృధ్విరాజ్ గౌడ. బిజెపి నాయకులు



**భీమదేవరపల్లి ఆగస్టు 23 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృధ్విరాజ్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ నెలకొసారి చుట్టపు చూపు వలె భీమదేవరపల్లి మండలానికి వచ్చి ఏదో ఒక గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాలు పెట్టుకుని కేంద్ర ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. వీర్లగడ్డ తండాలో గ్రామపంచాయతీ కట్టించింది కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్టు ప్రజలను మభ్యపెడుతున్నారు. కొత్తకొండ నుంచి అక్కన్నపేట వరకు జరుగుతున్నటు వంటి డబుల్ రోడ్డు కూడా కేంద్ర ప్రభుత్వం కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌తోనే జరుగుతుంది అన్నారు. ఓ భీమదేవరపల్లి మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు కట్టిస్తూంటే ఇందిరమ్మా కమిటీ లను ముందు పెట్టి నిరుపేద ప్రజలకు ఇల్లు రాకుండా చేసినారు. గ్రామాగ్రామాన ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లోనే గ్రామ కార్యదర్శులు అప్లికేషన్ పెడుతున్నారు ఎక్కడ బీజేపీ కి పేరు వస్తుందో అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్దాలు ప్రజలకు నీరుపుతున్నారు. గ్రామాలల్లో గ్రామపంచాయతీ సర్పంచ్ లేక విల విల కొట్టు మిట్టడుతుంటే మంత్రి ఓ ఎస్ డి గ్రామాలల్లో కి పంపించి మీ కాంగ్రెస్ కార్యకర్తలను సమస్య లను అడుగుతే ఎం తెలుస్తుంది ఒక 2 రోజులు తీరుగగానే 25 గ్రామాల సమస్యలు మీ దగ్గరకు వచ్చాయా అని ఏద్దేవా చేసారు. గౌరవెల్లి ప్రాజెక్టు పేరు మీద కాలం వెళ్ళదియడం తప్ప ఎం చెయ్యలేరు అని ప్రజలకు అర్ధం అయిపోయింది. గత ఎమ్మెల్యే బావిలో ఉన్నా నీళ్లు బయట పోయించి గౌరెల్లి నీళ్లు ఇస్తున్నా అని ఓట్లకోసం కొత్త నాటకం వేశారు. ఇప్పుడు ఉన్నా మంత్రి గౌరెల్లి ప్రాజెక్టు కు 200 కోట్లు బడ్జెట్ రిలీజ్ చేయించిన అని ప్రచారం చేయించుకొని తట్టెడు మట్టి కూడా తియ్యకుండా కనీసం కాలువలు కూడా తీయించకుండా మాటలతో వెళ్ళబుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలల్లో గెలువటం కోసమే బీసీ రిజర్వేషన్ పేరు మీద కపట ప్రేమలాడుతుంది. 52% ఉన్నా బీసీ రిజర్వేషన్ ను 32% మాత్రమే బీసీ లకు ఇచ్చి 10% ముస్లిం లను బీసీ లో కలిపి 42% ఇచ్చి మీరేదో బీసీ లకు న్యాయం చేసినట్లు ప్రజలను మభ్యపెడుతున్నారు. కోర్ట్ ను కూడా దిక్కరించి ఇప్పటివరకు స్థానిక ఎన్నికలకు ముందుకు రాకుండా గ్రామాల అభివృద్ధి కుంటుపడిస్తున్నారు అని వా పోయారు.

యూరియా ఒక్క తెలంగాణ రాష్టానికి మాత్రమే ఇబ్బంది లేదు. కేంద్ర ప్రభుత్వం యూరియా ఇస్తలేదు అని అబద్దాల ప్రచారం మానుకోవాలి దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉంది. విదేశాలనుండి కొన్ని ఇబ్బందుల కారణంగా రాలేకపోయింది. ఒక యూరియా బస్తా పై 2200 సుప్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది అని రైతులు గమనించగలరు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్ లకు సానుకూలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అబద్దాల ప్రచారం ప్రజలు నమ్మకూడదు అని భీమదేవరపల్లి మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం

## సిపిఐ నాయకునికి ఘనంగా ఎర్రజెండా నివాళులు



**భీమదేవరపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** సిపిఐ జాతీయ నాయకులు మాజీ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో రాత్రి అమరులయ్యారు. భీమదేవర పల్లి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదారి శ్రీనివాస్ ,మండల కార్యదర్శి ఆదరి రమేష్, నాయకులు బాలరాజ్, రావుల తిరుపతి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో వసతి సౌకర్యాలు పరిశీలన





**హసన్ పర్తి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకారాధికారి బి.సంజీవరెడ్డి హసన్ పర్తి మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల హాస్టల్, జయగిరిలోని తెలంగాణ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వసతి గృహాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల రోజువారి ఆహారపు పట్టిక, పారిశుద్ధ్యం, ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. వంటగదులు, నిల్వ గదులను తనిఖీ చేసి ఆహార పదార్థాల భద్రతపై సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. పరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.రవి, ప్రిన్సిపాల్ స్టెల్లా షారోన్ రోస్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పాల్గొని వసతి గృహాల స్థితిగతులను వివరించారు.

## నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ ఉపాధ్యాయుల నిరసన



**నర్మెట, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం ను పునరుద్ధరించాలని ప్రభుత్వాని కి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నర్మెట మండల తహసిల్దార్ మోసిన్ ముస్తఫా కి వినతి పత్రం ఇచ్చారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం ను అమలు చేసే విధంగా తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి సమాచారాన్ని పంపడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంకం రాజా కిరణ్ ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి దామోదర్ గోపాల్ రెడ్డి యాకయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం

- నర్సంపేట పట్టణంలో అస్తవ్యస్తంగా మారినడ్రైనేజీ వ్యవస్థ
- పారిశుధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి బీజేపీ పట్టణ అధ్యక్షులు : సందీప్







**నర్సంపేట, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ నర్సంపేట పట్టణంలోని పలు వార్డలో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనులు ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది, అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్న దగ్గరనే దానిని కూలగొట్టి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయడం జరిగింది. కానీ కొన్ని ముఖ్యమైన కూడలి లో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని నీళ్లు చెత్తాచెదారం మొత్తం కూడా రోడ్డు పైకి రావడం జరుగుతుంది. దీని ద్వారా అక్కడ ఉండే ప్రజలకు బాటసారులకు చాలా ఇబ్బంది కరంగా మారుతున్నాయి, అలాంటి ప్రాంతాలలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని, ఈ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున పట్టణంలోని చాలా ప్రాంతాలలో పారిశుధ్య పనులు మొత్తం అస్తవ్యస్తంగా మారడం జరిగింది.

అందుకుగాను కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పారిశుధ్య పనులు సక్రమంగా చేయించి, మురికి కాలువలను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ చేయడం వలన చాలామంది ప్రజలు సీజనల్ వ్యాధులనుండి కాపాడవచ్చని విజ్ఞప్తి చేశారు,సమస్యలు ఉన్న ప్రాంత వివరాలు చింతల నరేందర్ ఇంటిదగ్గర పాత 21వ వార్డ్,గాంధీ విగ్రహానికి పక్కన,సర్వాపురం సతీష్ కిరాణం పక్కన పాత 4వ వార్డ్, అంబేద్కర్ సెంటర్ నుండి అరవింద థియేటర్ వరకు పాత 14వ వార్డ్,ఎస్ బ్యాంకు పక్కన గల్లీ పాత 15 వ వార్డ్,అమరావతి గల్లీ మూల మీద పాత 22 వ వార్డ్, యూనియన్ బ్యాంకు పాత ఆంధ్ర బ్యాంకు,19 వ వార్డ్,పోలీస్ స్టేషన్ పక్కన గల్లీ,కోలా మహేందర్ ఇంటి పక్కన ట్రాన్స్ఫార్మర్ దగ్గర పాత 23వ వార్డ్, పాకాల రోడ్డు లీల హాస్పిటల్ నుండి సమ్మరావు బిల్డింగ్ వరకు ఉన్న డ్రైనేజీ చిన్నపాటి వర్షానికి చెరువుల తలపిస్తుంది పాత 15వ వార్డ్, 13వ వార్డులోని గోల్డ్ స్మిత్ గల్లి నుండి బూస సంపత్ ఇంటి వరకు డ్రైనేజీ మొత్తం రోడ్డుపై పారుతుంది. నర్సంపేట పట్టణంలో దోమల బెడదా తగ్గడానికి స్ప్రే పిచికారి చేయించి మురికి కాలువలను రెండు రోజులకు ఒకసారి శుభ్రంగా ఉండే విధంగా చూసి మరియు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి వాడలో బీచింగ్ పౌడర్ చల్లించి నర్సంపేట పట్టణ ప్రజల యొక్క ఆరోగ్యాలను సీజనల్ వ్యాధుల నుండి గట్టెక్కించవలసిందిగా భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ శాఖ తరపున మున్సిపల్ కమిషనర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి,నర్సంపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్,చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి

: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల యువత కు, మహిళలకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో శనివారం ఈషా ఫౌండేషన్ నిర్వహించిన 17వ గ్రామోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామోత్సవం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు, యువత, మహిళల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి, వారి జీవన విధానంలో మార్పు తీసుకురావడానికి మంచి ప్రయత్నమన్నారు. ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రో బాల్ క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత ఈ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి ఆ తర్వాత జాతీయస్థాయిలో కూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ పోటీలలో గ్రామీణ ప్రాంతాల నుండి 41 వాలీబాల్ జట్లు, 20 త్రో బాల్ జట్లు, సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి బి. వెంకట రెడ్డి, ఇంటర్నేషనల్ పారా త్రోబాల్ ప్లేయర్ కృష్ణవేణి, ఈషా ఫౌండేషన్ స్వామి పులక, వ్యాయామ ఉపాధ్యాయులు, ఈశా ఫౌండేషన్ వాలెంటర్స్ పాల్గొన్నారు.

# బిల్లా శివాని రెడ్డి స్మారకార్థం

- తండావాసులకు హైజెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను పంపిణీ – టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి
- నిరుపేదలకు సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి – 200 హైజెనిక్ మినరల్ వాటర్ క్యాన్లు పంపిణీ





**రాయపర్తి ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు యశస్విని ఝాన్సీ రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ లను తండావాసులకు పంపిణి చేసిన ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రేడ్డి. పేదవారికి ఏదో ఒక విధంగా సహాయం చేయాలి అనే దృఢ సంకల్పంతో మండలంలోని, రావుల తండా, విద్యానగర్ తండాలో బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను తండావాసులకు అందజేసిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డిమాట్లాడుతూ. పేదవారికి ఏదో ఒక విధంగా సహాయం అనే దృఢ సంకల్పంతో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలనూ మరింత విస్తరింప చేస్తామని తెలిపారు,ఎదుటివారికి సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండీ నయీమ్ జేతురాం తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు నేతవత్ వీరు నాయక్, రాయపర్తి పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేష్, మండల నాయకులు కిషన్ నాయక్, యాకుబ్ నాయక్, విజయ్ నాయక్, బద్రు నాయక్, వీరన్న, వెంకటేష్ నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట గర్ల్స్ హై స్కూల్ లో లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

– హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష

రామన్నపేట, ఆగష్టు 23(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ






సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. ఈ సమావేశం లో జడ్జీ మాట్లాడుతూ విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మస్జిద్, ప్యానల్ లాయర్ బి.డేవిడ్, అడ్వకేట్ కునూరు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి, రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. నాగరాజు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్దులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ కేజీబీవీ లో లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

– ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత

వలిగొండ ఆగష్టు 23(ప్రజాజ్యోతి న్యూస్)
మండల పరిధిలోని లోతుకుంట లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్(ఎస్వో) దుర్గా సమక్షంలో అవగాహన





సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ విద్యార్దులు ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అనుకున్న లక్ష్యానికి చేరువైన అనంతరమే సొంత నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీ టీమ్ దృష్టికి తీసుకురావాలని, ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, స్పెషల్ ఆఫీసర్ దుర్గా, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంను ఆకస్మికంగా సందర్శించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత

వలిగొండ, ఆగష్టు 23(ప్రజాజ్యోతి న్యూస్):
మండల కేంద్రంలో గల శాంతి నిలయం హర్ఫానైజ్ హోమ్ ను శనివారం నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థుల ఎంపిక విధానం, వారికి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, హోమ్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మట్టిలో మాణిక్యాలకు "మంచిరోజులు"

- క్రీడాభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి
- ఎస్ జిఎఫ్ క్రీడలను ప్రారంభించిన తహసిల్దార్ దయానందం, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు
- తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, రూ.10000 వేల ఆర్థిక సహాయం అందజేసిన గుడిపాటి

తుంగతుర్తి, ఆగష్టు 23,(ప్రజా జ్యోతి):
గ్రామీణ ప్రాంతాల్లోనీ విద్యార్థిని విద్యార్థులు వారిలో క్రీడల్లో నైపుణ్యం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక మట్టిలో మాణిక్యాలుగా మిగిలి పోతున్న తరుణంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మంచి రోజులు వచ్చాయని, రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదనిఉమ్మడి నల్లగొండ జిల్లా



డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు.శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను గుడిపాటి సైదులు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సైదులు ప్రసంగిస్తూ...గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలో రాష్ట్ర, జాతీయ క్రీడా పోటీలను నిర్వహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు కు సీఎం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడల వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసిక వ్యక్తిత్వ వికాసం కలుగుతాయని



అన్నారు. మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులు భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.
కాగా ఒక్క రోజు జరిగే క్రీడలలో మండలానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. బాల, బాలికలకు వాలీ బాల్ పోటీలు జరగనున్నట్లు క్రీడల ఎస్ జి ఎ ఫ్ మండల కన్వీనర్ కొండగడుపుల యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ క్రీడల ప్రోత్సాహానికి, నేను విద్యాబుద్ధులు నేర్చుకున్నారని,ఈ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా రూ.10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం తహసిల్దార్ దయానందం టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు.పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్, ఎంఈఓ బోయినీ లింగయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామంలోని గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్.నరేష్, ఎం ఎన్ వో వెంకట్ రెడ్డి, క్రీడల నియోజకవర్గ కన్వీనర్ యాకయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఉషా రాణి, తుంగతుర్తి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, మండలం లోనీ వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తుది శ్వాస వరకు అట్టడుగు వర్గాల కోసం పోరాడిన యోధుడు సురవరం

### సిపిఐ ఆధ్వర్యంలో సురవరం చిత్రపటానికి ఘనంగా నివాళులు

మిర్యాలగూడ, ఆగస్టు 23,( ప్రజాజ్యోతి ):
తుది శ్వాస వరకు అట్టడుగు వర్గాల ప్రజల



కోసం పోరాడిన యూదుడు సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు. శనివారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో దివంగత సీనియర్ నేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా,నల్లగొండ పార్లమెంటు సభ్యుడి గా సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని అన్నారు. బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆహోర్నిశలు ప్రజా పోరాటాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ముందు భాగంలో ఉండుటకు ఆయన తన వంతు కృషి చేసే వారన్నారు.ఆయన తుది శ్వాస వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్న యోధుడని అన్నారు. ఆయన చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి అని అన్నారు. సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయిం ధన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలన్నారు.అందుకో మా విప్లవ జోహార్లు అంటూ నాయకులు నినదించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లు జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ,వర్కింగ్ ప్రెసిడెంట్ డి. శాంతి, మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం, మహిళా సమైక్య నాయకురాలు బంటు రాజేశ్వరి, ఎర్ర మాద సులోచన,సమితి సభ్య లు ఎర్రమాద శ్రీనివాస్ రెడ్డి, బసక పరమేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

సూర్యాపేట టౌన్,ఆగష్టు 23(ప్రజాజ్యోతి):
అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద శనివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల,బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు



ధన్యవాదాలు తెలిపారు.వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానాలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ లు కలకోట లక్ష్మయ్య,జూలకంటి నాగరాజు, మిట్టపల్లి రమేష్, ట్రెజరర్ మైలవరపు సతీష్, బెజగం విశ్వనాథ్ ,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, చింత వెంకన్న,కందిబండ సూరయ్య,తల్లాడ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యువతస్వయంకృషితో నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలి

### లక్ష్మీనారాయణ రెడ్డి, అంజన్ గౌడ్

కోదాడ టౌన్, ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి):
సిహెచ్ ఉపేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని






కోదాడ యువతీ యువకులు స్వయంకృషితో తమ కాళ్ళపై తాము నిలబడి నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలని టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన స్థానిక అనంతగిరి రోడ్డు వివి రెడ్డి కాలేజీ ఎదురుగా మన కోదాడ సెలబ్రేషన్ నూతన థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు జీవన ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం థియేటర్లో ప్రదర్శించిన కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కాంగ్రెస్ యువజన నాయకులు దేగ శ్రీధర్ , చల్లా కొండల్ రెడ్డి,ఎస్ కె ముస్తఫా , ధావన్,విశ్రాంత ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు, బంకా స్రవంతి, సిహెచ్ జానకి, తిరపయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి

### ఇంటర్ బోర్డు అధికారి, నల్లగొండ జిల్లా పరిశీలకులు భీమ్ సింగ్

నాంపల్లి, ఆగస్టు,23(ప్రజా జ్యోతి):
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్ బోర్డు అధికారి, నల్గొండ జిల్లా పరిశీలకులు భీమ్ సింగ్ అన్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ జూనియర్



కళాశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించారు. కళాశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించారని పేర్కొన్నారు. కళాశాలకు కావలసిన నిధులను మంజూరు చేశారన్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో నీట్,ఎప్ సెట్, క్లాట్ తరగతులను ప్రారంభించారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల సమయానికి అనుకూలంగా విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులను కోరనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలో 100 కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో నాంపల్లి ప్రభుత్వ కళాశాలను కూడా తప్పకుండా చేర్చుతామన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించారు.. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు, అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు, సైదయ్య, బ్రహ్మాచారి ,లోకేష్ ,మధుసూదన్, సృజన్ కుమార్ ,రజియా సుల్తానా ,నరసింహ,శివ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల పెంపునకు 25న సత్యాగ్రహ దీక్ష

మునగాల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):–
రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష



చేపట్టనున్నట్టు బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ తెలిపారు. మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి, బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యా మ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి, రాజ్యాంగంలోని 246 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు..రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడ కుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది సరికాదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బిసి బిల్లులు గవర్నర్ ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదన్నారు. కోర్టులు కూడా బిసి రిజర్వేషన్కు వ్యతిరేకంగా ఉన్నాయనే వాదన కూడా వినపడుతుందని, అలా అయితే, దీనిపై న్యాయ పోరాటం చేయాల్సిందేనన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్ని కలు నిర్వహించనిపక్షంలో యుద్ధం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అమరగాని వంశీ, మండవ వీరబాబు, రెస్ సైదులు బీసీ నాయకులూ తదితరులు పాల్గొన్నారు

# కోనసముందర్ గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు



**కమ్మర్ పల్లి ఆగస్టు 23, (ప్రజా జ్యోతి)** కమ్మర్పల్లి మండలం కోనసముందర్ గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ వద్దఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తగిన సూచనలు అందించారు. శిబిరంలో జలుబు, జ్వరాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులపై ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై వైద్యులు వివరించారు. ఉచితంగా ఔషధాలను పంపిణీ చేయడంతో పాటు ఆశ వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు చెకప్‌లు నిర్వహించారు తాగునీటి పరిశుభ్రత, ఆహార అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్య సలహాలు పొందారు. గ్రామస్థులు ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు శీను, ప్రభుత్వ హాస్పిటల్స్ హెచ్ ఈ ఓ, సత్యనారాయణ, ఎం ఎల్ హెచ్ పి, దుర్గారాణి. ఏఎన్ఎం అమృత, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రత పరిశుభ్రత పాటించాలన్న ఏఎన్ఎం శారద



**ఇందల్వాయి, మండల( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు22** ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఏఎన్ఎం శారద, ఆశా వర్కర్ జ్యోతిలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ అవగాహన కల్పించారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ప్రతి 'శుక్రవారం ఫ్రైడే డ్రైడే , నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలంగా మారిన నేపథ్యంలో, గృహాలు, కార్యాలయాల పరిసరాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించి, దోమల సంతానోత్పత్తిని అరికట్టాలని ప్రజలను సూచించారు. డెంగ్యూ దోమలు పగటిపూట కూడా కుట్టే అవకాశం ఉన్నందున, కిటికీలు, తలుపులకు దోమ తెరలు అమర్చుకోవాలని, పడకలు, ఉయ్యాలలకు కూడా దోమల వలలు ఉపయోగించాలని సూచించారు. దోమల నివారణ మందులను వాడాలని, ఇంటి పరిసరాల్లోని మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని, నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల కేసులు కూడా పెరుగుతున్నందున, ప్రజలు మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు. భోజనానికి ముందు, తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినడం పూర్తిగా మానుకోవాలన్నారు. గాలి ద్వారా సంక్రమించే వ్యాధులు వైరల్ ఫీవర్లు, వంటి గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. "అనారోగ్యంతో ఉన్నవారితో కరచాలనం చేయకుండా ఉండటం, చేతికి శానిటైజర్లను ఉపయోగించడం, తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు రుమాలు ఉపయోగించడం వంటి ప్రాథమిక దగ్గు నియమాలను పాటించాలన్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద,ఆశ వర్కరు పాశం జ్యోతీలు ఉన్నారు.

# భోజన వేళలో నల్ల బ్యాడ్జిల ప్రదర్శన






**కమ్మర్‌పల్లి ఆగస్ట్ 23,ప్రజాజ్యోతి.** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుకు అనుగుణంగా సిపిఎస్ జీవో వచ్చినటువంటి ఆగస్ట్ 23 బ్లాక్ డే గా పాటిస్తూ కమ్మర్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో భోజన విరామ సమయం లో నల్ల బ్యాడ్జీల ప్రదర్శన జరిగింది. జీవో 28 ని రద్దుచేసి రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ ఓ పి ఎస్ ను అమలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం సిపిఎస్ ను అంతం చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని, ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యోగులందరికీ పిఆర్సి పెండింగ్ బిల్లులు ఐదు డిఏల ను వెంటనే ప్రకటించాలని కమ్మర్పల్లి తపస్ శాఖ పక్షాన డిమాండ్ చేయడమైనది. తపస్ అధ్యక్షులు కిషన్, డివిజన్ కార్యదర్శి శంకర్. రవి, తపస్ మహిళ అధ్యక్షులు స్వర్ణలత సాయన్న పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం

**- అష్టముఖి కోనేరులో స్నానమాచరించిన భక్తులు - అష్టాక్షరీ మంత్రంతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**







**ఎడపల్లి ఆగస్ట్ 23 (ప్రజాజ్యోతి)** శ్రావణమాసంలో చివరి శనివారం అమావాస్య పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుండే పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుంటే ఏళ్లనాటి శనిదోషం,గ్రహ పీడలు తొలగిపోయి సుఖశాంతులు లభిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. జిల్లా నలుమూలల నుండే కాకుండా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారు. భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఆలయ కమిటీ ముందుగానే అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయం కింది భాగాన గుట్ట పక్కన వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. గుట్టపైన కేవలం నడక దారి భక్తులను మాత్రమే అనుమతి ఇచ్చారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు తొక్కిసలాడకుండ బారికేడ్లను ఏర్పాటు చేశారు. అష్టముఖి కోనేరు చుట్టూ రక్షణ చర్యలను చేపట్టి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారి వేణు తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని బోధన్ ఏ సి పి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ సిబ్బంది రఘు,బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు,ఎస్సై ముత్యాల రమ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ సేవలు అందించండి



**కమ్మర్‌పల్లి ఆగస్ట్ 23,ప్రజా జ్యోతి.** పదోన్నతులు పొంది వివిధ పాఠశాలలో చేరిన ప్రధానోపాధ్యాయులు మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని కమ్మరపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎన్ ఆంధ్రయ్య అన్నారు. మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో పనిచేసి జగిత్యాల జిల్లా తక్కళ్లపెల్లి కి ప్రధానోపాధ్యాయినిగా వెళ్లిన లక్ష్మి నర్సయ్య కు వీడ్కోలు పలికి హాస కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతి పై వచ్చిన అరుణ శ్రీ లకు మండల విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా %వీజూ% గారు మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా కృషి చేయాలని, తద్వారా ఆయా గ్రామాలకు మండలాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి అంజాద్ సుల్తాన్, తపస్ అధ్యక్షులు కిషన్, యుటిఎఫ్ అధ్యక్షులు రాజేశ్వర్, ఎస్ జి టి యూనియన్ అధ్యక్షులు ప్రసాద్, లతో పాటు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# అమీర్ నగర్‌లో హెల్త్ క్యాంపు




**కమ్మర్‌పల్లి ఆగస్టు 23,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం అమీర్ నగర్ గ్రామంలో బిల్యానాయక్ తండాలో ఉచిత వైద్య శిబిరాన్ని చౌట్ పల్లి వైద్యులు డాక్టర్ స్పందన ఏర్పాటు చేశారు. రోగులను పరీక్షించి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది అదేవిధంగా ఆశా లచే ఇంటింటికి సర్వే కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, వైద్య సిబ్బంది దుర్గ,అమృత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదానికి గురైన పెంకుటిల్లు





**ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్ ),23** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది ఈ ఘటన శనివారం, చిన్న పల్లి గ్రామంలో చోటుచేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామంలో మరకల రాజు ఉపాధి నిమిత్తం గల్ఫ్ కు వెళ్లాడు ఆయన భార్య శనివారం ఇంట్లో పూజ చేసిన. అనంతరం దీపం వెలిగించింది. ఆమె ఇద్దరు పిల్లలు పాఠశాలకు వెళ్ళగా పని నిమిత్తం ఆమె బయటకు వెళ్ళింది ఈ క్రమంలో గాలికి దీపం పక్కనే ఉన్న పేపర్లకు అంటుకొని అగ్ని ఇల్లంతా చుట్టూ ముట్టాయి క్షణాల్లోనే మంటలు పెంకుటిల్లంత వ్యాపించాయి. గమనించిన స్థానికులు ముందుగా కుటుంబ సభ్యులకు సమాచారం. అనంతరం అగ్నిమాపకశయం శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంట్లో మంటలు చెలరేగాయి పైకి వెళ్లేంత వరకు ఎవరు కూడా గమనించలేకపోవడం సూచనీయంగా మారింది. పైకి ఎళ్ళేంత వరకు కూడా ఎవరికి తెలియదని ఇరుపక్కల వారు అన్నారు. సుమారు లక్ష రూపాయలు చిట్టి డబ్బులు నాలుగు తులాల బంగారు ఇతర సామాగ్రి తో పాటు కాలిపోయాయని తెలిపారు.

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు**

# మేరకు స్థానిక సమస్యలపై ఎమ్మార్వోకు వినతిపత్రం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 23.** బాన్సువాడ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు %ఎ%ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలని శనివారం మండల తహసిల్దార్ వరప్రసాద్ కు భాజపా నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను మోసం చేసిందని, ఆరుగ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని, ప్రజల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచకపోవడంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తామని ఇప్పటివరకు రైతులకు అందలేదని, ఇప్పటికైనా గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని .గ్రామాలలో దోమల బెడద కుక్కల బెడద కోతుల బెడద నివారించాలని. లేనిపక్షంలో భాజాప ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, బిజెపి రూరల్ మండల్ ఇన్చార్జ్ చిదుర సాయిలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూప్తి శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చీకట్ల రాజు, మండల ప్రధాన కార్యదర్శి దత్తు కుమార్ మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా బిజెపి నాయకులు ,నాగరాజు సాయి రెడ్డి లక్ష్మణ్ సంతోష్ దత్తు హనుమాన్లు సురేష్ సందీప్ ప్రకాష్ మోహన్ విశ్వనాథ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# బండరాయితో మోది భార్యను చంపిన భర్త



**సదాశివనగర్ ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** భార్యను బండరాయితో మోది భర్త హత్య చేసిన సంఘటన సదాశివనగర్ మండల కేంద్రంలో జరిగింది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. సదాశివనగర్ మండల కేంద్రంలోని జ్యోతి నగర్ కాలనీకి చెందిన చిందం లక్ష్మి (40) ని ఆమె భర్త చిందం రవి శుక్రవారం రాత్రి హత్య చేశాడు. రవి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. భార్య వంట చేస్తుండగా దంపతుల మధ్య తగువు చోటుచేసుకుంది. ఆ సమయంలో భార్య భర్తను కొట్టిన కారణంగా కోపానికి గురైన భర్త రవి సమీపంలో ఉన్న బండరాయితో భార్య పై దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు సురేష్, మహేష్ లు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి సీఐ సంతోష్ కుమార్, క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని శవ పంచనామ కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి



**ఎల్లారెడ్డి ఆగస్టు -23( ప్రజా జ్యోతి)** జిల్లాలో యాసంగి వరిలో తెగులు తొలిచే పురుగులపై రైతులు మంచి యాజమాన్యం పద్ధతులు పాటించాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మాల్ తుమ్మెద శాస్త్రవేత్త అనిల్ రెడ్డి సూచించారు. శనివారం ఎల్లారెడ్డి మండలంలోని అజామాబాద్ రైతు వేదికలో తెగులు పురుగులపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు కలిసి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ముందుగా అజమాబాద్ రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు కాండం తొలిచే పురుగు నివారణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో వరి పొలాలను పరిశీలించి కాండం తొలిచే పురుగు నివారణపై రైతులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ రెడ్డి, డాక్టర్ జేకే రేవంత్ నాథన్ మాట్లాడుతూ.. వరిలో కీటక శాస్త్రానికి సంబంధించిన శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు పంట పొలాలను పరిశీలించి కాండం తొలిచే పురుగు నివారణపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వరి పిలకలు వేసే దశలో ఉన్నందున పెద్దగా నష్టం ఉండదన్నారు. ఈ సమయంలో మంచి యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే మంచి దిగుబడి పొందే అవకాశం ఉన్నదన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు పాటించాలని రైతులను కోరారు. క్రాప్టన్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటికి లేదా క్రూరంతా నీలి 0.4 మిల్లీలీటర్ లీటర్ కలిపి పిచికరి చేయాలని రైతులకు విధించారు. యూరియాను మూడు లేదా నాలుగు దాతలు వాడుకోవాలని అదేవిధంగా వరి పొలంలో చిరు పూట దశలో ఏరియాతో పాటు ఫోటోస్ ఎరువులను కూడా తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడికి సుధా మాధురి, ఏవో మహమ్మద్ నదిముద్దీన్ ఏఈవో రాజా గౌడ్ , స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉపకేంద్ర ఆకస్మిక తనిఖీ: కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**భిక్కనూరు ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్యం ఉపకేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఉపకేంద్రంలో ఉన్నటువంటి సదుపాయాలు మరియు మందుల నిలువలు,పరిసరాల పరిశుభ్రత అదేవిధంగా రికార్డుల పరిశీలన చేశారు. అదేవిధంగా సిబ్బందితో మాట్లాడి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు రోగుల ఆరోగ్య పరిస్థితిని పర్య వేక్షించాలని సూచించారు. కార్య క్రమంలో వైద్యాధికారి యమీమా, వైద్య అధికారి విద్య, ఆరోగ్య విస్త రణాధికారి వెంక టరమణ, మరియు తాసిల్దార్ సునీతాదేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మరియు ఆశ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బిక్కనూరు ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన ఇటుక, సిమెంటు, ఇసుక వాడుతూ సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. అదే విధంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ బిల్లులు సకాలంలో అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వేగంగా ఇల్లు నిర్మాణాలు చేయాలని సిబ్బందిని ఆదేశించాడు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ లహరి, తహసిల్దార్ సునీత దేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 10కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం

- ఈ లిఖిత మహాయజ్ఞంలో లక్షల మంది భక్తులు పాల్గొన్నారు.
- శ్రావణమాసంలో తెలుగు రాష్ట్రాల నుండి లిఖించి అందించిన నామాలు
- రామనామమే శాశ్వతం: రామకోటి రామరాజు



**గజ్వేల్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి** శ్రావణమాసంలో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ తలపెట్టిన 10 కోట్ల లిఖిత రామకోటి మహాయజ్ఞంలో తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ రామనామాలను భక్తితో లిఖించి రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా 10 కోట్ల లిఖిత అమృత శ్రీరామ నామాలతో శ్రావణమాసం చివరిరోజు శనివారంనాడు అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుంది. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించడానికి కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. సంసార సాగరంలో మునిగి తేలుతూ... అనుకోకుండా కష్టాల తుపాను రేగి మునిగిపోతున్న జీవిత నౌకను లేవనెత్తి ఆదుకొని గట్టుకు చేర్చే ఏకైక సులభసాధనము శ్రీరామ నామం ఒక్కటే అన్నారు.

# రైతులకు యూరియా అందించాలి

– తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి




**సిద్దిపేట ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. శనివారం నాడు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు లేకపోవడంతో రైతులకు ఒక్క బస్తా యూరియా దొరకడం చాలా ఇబ్బందిగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడంలో విఫలమైందని వారు దుయ్యబట్టారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సగం మందికే రుణమాఫీ చేయడం, వర్షాకాలం యాసంగికి సన్నవడ్లకు బోనస్ కూడా చెల్లించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు గడీల భైరవ రెడ్డి, రాష్ట్ర సలహాదారుడు రామ్ చందర్ రావు, జిల్లా సలహాదారుడు గాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

– తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు వంగ గాలిరెడ్డి



**సిద్దిపేట, ఆగస్టు 23:(ప్రజాజ్యోతి):–** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లోపే నెరవేర్చాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు వంగ గాలి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు మిట్టపల్లి స్వరూపరాణి డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం నాడు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం జరగాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు 250 గజాలు స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు ప్రతినెల 30 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారుల కుటుంబాలకు హెల్త్ కార్డులు, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో 2 శాతం రిజర్వేషన్లు ఉద్యమకారులకు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సాంస్కృతిక పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చెన్నోజు సుదర్శన్, వాసంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పల్లె భారతి, కావేరి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

– నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ







**సంగారెడ్డి, ఆగస్టు 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని తార డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ %–% "యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన' కార్యక్రమం జరుగుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించవచ్చు అని తెలిపారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు, యువతకు కౌన్సిలింగ్ కూడా జరుగుతోందని వివరించారు. పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ %–% విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరం. కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. తదనంతరం అధికారులు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ తప్పిన బైండ్ల బతుకులు

– దుర్భరంగా బైండ్ల కళాకారుల జీవనం – ఆలయాల్లో అర్చకులుగా అవకాశం ఇవ్వాలని వేడుకోలు





**తొగుట ఆగస్టు 23( ప్రజా జ్యోతి):** శివుని చిన్న బిడ్డవమ్మ ఎల్లమ్మా. నీవు శివులెల్లి మాతవమ్మ ఎల్లమ్మా.. పుట్టలోన పుట్టినావు ఎల్లమ్మ.. నీవు పుడమిపై బడ్డవమ్మా ఎల్లమ్మా.. నాగవన్నె చీరలమ్మ ఎల్లమ్మ.. నీకు నెమలికండ్ల రవికలమ్మ ఎల్లమ్మా.. రావె రావె ఎల్లమ్మా. నిన్ను రాజులు కొలిచేరెల్లమ్మా. ఒంటి నిండా రంగు.. గంభీరమైన ఆకారంతో.. ఇలాంటి పాటలు పాడుతూ గ్రామ దేవతలకు పూజలు చేసే కళాకారులే బైండ్ల కళాకారులు. జమిడిక తంత్రిని మునివేళ్లతో మీటుతూ రకరకాల శబ్దాలను పలికిస్తారు. ఒకప్పుడు రాజులకు వినోదాన్ని పంచిన ఈ కళ ప్రజలందరికీ చేరువలో ఉండేది. వంశపారంపర్యంగా వచ్చిన కళను కాపాడుతూ జీవం పోస్తున్నారు.

**నేడు జమిడిక నాదం మూగబోయే స్థితికి**

అలాంటి జమిడిక నాదం ప్రస్తుతం మూగబోయే పరిస్థితి కనిపిస్తోంది. పల్లెలు, పట్టణాల్లో డీజేల హోరు పెరగడంతో భవిష్యత్తులో బైండ్ల కళా ప్రదర్శన కనుమరుగయ్యే దుస్థితి నెలకొందని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైండ్ల కళాకారులను భవానీలు అని కూడా పిలుస్తారు. వీళ్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోనూ ఉన్నారు. వీరి పూజా విధానం కాస్త కష్టంగా ని ఉన్నా. ప్రజలను ఉగ్రూతలూగిస్తుంది.

**గ్రామ దేవతలకు పూజలు చేస్తూ**

తెలుగు చరిత్రలో బైండ్ల కులస్తులకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ కళాకారులు మాదిగ కులస్తులకు పూజారులుగా, శక్తి ఆరాధకులుగా పేరొందారు. పూర్వం మాదిగ కులస్తులు జరుపుకొనే శుభకార్యాలకు ముహూర్తాలు పెట్టడమే కాకుండా పెళ్లితంతు జరిపేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. పెళ్లిళ్లు, పండుగలు ఇతర కులాల వారితో చేయించడం వల్ల వారి ఉపాధి దెబ్బ తింది. ప్రస్తుతం వారు వంశానుక్రమంగా సంక్రమించిన గ్రామాలకు వెళ్లి ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ కథలు చెప్పి దేవతలను కొలిచే పూజారులుగా, కళాకారులుగానే మిగిలారు.

**జమిడిక' విన్యాసాలు**

బైండ్ల కళాకారులు ఉపయోగించే వాయిద్యాన్ని 'జమిడిక' అంటారు. దీన్ని ఇత్తడితో తయారు చేస్తారు. జమిడికతో అనేక రకాల సంగీత ధ్వనులు పలికిస్తారు. పాట వరుసను అనుసరించి లయ మారుస్తుంటారు. కథకుడు కథాగానం చేస్తుంటే.. పక్కనున్న కళాకారులు వంత పాడుతూ జమిడిక వాయిస్తుంటారు. పల్లెల్లో ఎక్కువగా చేసుకునే రేణుకా ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, పోలేరమ్మ పండుగలప్పుడు పసుపు, కుంకుమలతో పట్నాలు వేసి దేవతలను కొలుస్తారు. దేవుళ్లకు బోనాలు సమర్పించిన రాత్రంతా గుడి దగ్గరే ఉంటారు. తెల్లవారుజాము వరకు ఆటపాటలతో దేవతల చరిత్ర చెబుతారు. పరశురాముడు, మాంధాత, పోతరాజు, ఎల్లమ్మతో పాటు పలు రకాల వేషధారణలతో ఆకట్టుకుంటారు.

**నేడు ఉపాధి కరువై**

ప్రస్తుతం తెలంగాణలో కథాగానం చేసే బైండ్ల కళాకారులు స్వల్ప సంఖ్యలో ఉన్నారు. ఆయా గ్రామాల్లో పండుగలు జరిగినప్పుడే వీరికి ఉపాధి దొరుకుతోంది. ఏటా కేవలం ఆషాఢం, శ్రావణ మాసాల్లోనే వీరికి ఉపాధి దొరుకుతోంది. మిగతా రోజులు కూలీ పనులు, వేరే వృత్తులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. కొత్త తరం ఈ కళారూపాన్ని నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదు. అక్కడక్కడా కళాకారులు తమ వారసత్వ కళా సంస్కృతిని కొనసాగించాలనే పట్టుదలతో తమ పిల్లలను చదివిస్తూనే సందర్భాన్ని బట్టి వారికి కథలను నేర్పించే ప్రయత్నం చేస్తున్నారు.

**ప్రభుత్వ చేయూత కోసం.**

శక్తి దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ వంటి దేవతల కథలు చెప్పే సంస్కృతి బైండ్ల కళాకారుల నుంచి అనాదిగా వస్తోంది. ఈ ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ధూపదీప నైవేద్య పథకం కింద బైండ్ల కళాకారులను చేర్చి అర్చకులుగా అవకాశమివ్వాలని కోరుతున్నారు. దాంతో పాటు కళనే నమ్ముకుని వయోభారంతో ఇబ్బంది పడుతున్న వారికి. ప్రభుత్వం ప్రత్యేక పథకాలు వర్తింపజేయాలని, కళాకారుల అందించాలని కోరుతున్నారు. భావితరాలకు ఈ కళను పరిచయం చేసేందుకు డాక్యుమెంటేషన్ చేయాలని కళాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు

– యూరియా కోసం చెప్పులను క్యూ లైన్‌లో పెట్టి ఎదురుచూస్తున్న రైతులు – ఆందోళన కలిగిస్తున్న యూరియా కొరత
– యూరియా దొరుకుతాదేమోనని ఎగబడిన రైతులు – యూరియా అందక నిరాశతో వెనుదిరిగిన రైతులు





**రాయపోల్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి.** రైతును రాజుగా మారుస్తా మని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం రైతులను ఎరువులు, విత్తనాల కోసం పడిగాపులు కాసే పరిస్థితికి తీసుకువచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం తెల్లారింది మొదలు, పగలు తేడా లేకుండా యూరియా కోసం పరుగులు పెడుతున్నారు రైతులకు యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి పనులన్నీ వదులుకొని రైతులు గంటల తరబడి జూలైలో నిలుచున్న యూరియా దొరకకపోవడం కష్టంగా మారింది ప్రస్తుతం వరి నాట్లు పూర్తయిన మొక్కజొన్నకు రెండోదప్ప యూరియా వేసే సమయం వచ్చింది యూరియా అత్యవసరమైనది కాబట్టి అటు మక్కజొన్నకు వరి పంటకు యూరియా వేయాలి కాబట్టి యూరియా దొరకకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుఈ నేపథ్యంలో శనివారం రాయపోల్ మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ ఫర్టిలైజర్ షాప్ కు లారీ లోడ్ యూరియా వచ్చిందని తెలియడంతో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి క్యూ లైన్ లో చెప్పులు పెట్టి యూరియా కోసం పడి కాపులు కాశారు. క్యూ లైన్ లో నిలబడినప్పటికీ అధికారులు యూరియా తక్కువగా ఉంది, రైతులు మాత్రం పెద్ద ఎత్తున క్యూలో ఉండడంతో కంగుతిన్న వారు పోలీసులు సాయంతో యూరియాను పంపిణీ చేస్తామని తెల్పడంతో అప్పటి వరకు క్యూ లైన్లో నిలబడ్డ రైతులు అలసట రావ దంతో తమకు బదులుగా చెప్పులను క్యూలో పెట్టారు. అయినా చాలా మందికి యూరియా దొరకకపోవడంతో తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. యూరియా కోసం పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చిన విషయం తెలుసుకున్న రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్. మండల తాహసిల్దార్ కృష్ణమోహన్. తొగుట సిఐ షేక్ లతీఫ్. బేగంపేట ఎస్సై మైపాల్ రెడ్డి. అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి క్యూ లైన్ ఏర్పాటు చేసి వ్యవసాయ అధికారులు అందించిన టోకెన్ల ప్రకారం ప్రతి రైతుకు ఒక బస్తా యూరియాను అందించారు. యూరియా దొరకని రైతులు నీరాశపడవద్దని మరో లారీ యూరియా లోడ్ వస్తుందని రైతులకు నచ్చజెప్పారు. యూరియా ప్రతి రైతుకు ఒక బస్తా ఇస్తే ఎలా సరిపోతుందని రైతులు వ్యవసాయ అధికారులను నిలదీశారు. దీంతో పోలీస్ పహారాలో ప్రతి రైతుకు ఒక బస్తా యూరియాను అందించారు.

# శ్రావణమాసం హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

– హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం
– ఆలయాల్లో సందడి భారీగా దర్శించుకున్న భక్తులు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 23** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ఆలయం వద్ద ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ( ఎన్ఆర్ఐ లండన్ ) భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద చంద్రకళ దీక్ష కుటుంబ సభ్యులు (ఎన్నారై అమెరికా) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన గరిబోయిన నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాలి




**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 23** చిన్నకోడూరు మండల కేంద్రంలో రద్దు చేయాలని కోరుతూ తరపున ఎమ్మార్వో సలీం వినతి పత్రం ఇచ్చిన మండల నాయకులు ఈ కార్యక్రమంలో నంద కుమార్, వెంకటేశ్వర్లు, దేవదాస్, భాస్కర్, వసంత, మనోజ, అరుణ పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

- టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పాఠశాల పనితీరును సంతృప్తి వ్యక్తం చేశారు
- మెదక్ జిల్లా డీఈవో ప్రొఫెసర్ రాధా కిషన్

**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ అకస్మాత్తుగా శనివారం తనిఖీ చేశారు. అనంతరం డీఈవో తరగతి గదులకు వెళ్లి బోధన చేస్తున్న ఉపాధ్యాయుల పనితీరును అక్కడే కూర్చొని పరిశీలించారు. పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని, పాఠశాల స్కూల్ డైరెక్టర్ ను తీసుకొని వస్తానని చెప్పారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. తెలుగు, ఇంగ్లీష్ బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసుని మరింత సులభతరంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. పాఠశాల పనితీరును సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీయ సుల్తానా, రోజా ఉన్నారు.



# దేశంలోని పౌరులందరిలో ఒకే దేశ భావన పెంపొందించాలి




**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పథకం లక్ష్యంలో భాగంగా దేశంలోని ప్రజలలో ఉమ్మడి గుర్తింపు పెంపొందించడానికి సుసంపన్నమైన వారసత్వం సంస్కృతి రాష్ట్రాల ఆచారాలు సాంప్రదాయాలను ప్రోత్సహించాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాణికుమారి అన్నారు. శనివారం హెడ్ బాయ్స్ హెడ్ గర్ల్ ఫ్యాషన్ వైస్కాషన్ కల్చరల్ కమిటీల ఇన్చార్జిల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్, కాంప్లెక్స్ హెచ్ఎం డీప్లా రాథోడ్, ఏ ఏ పీ ఎస్ చైర్మన్ స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది హాజరయ్యారు.

## బంసెఫ్ 12వ మహాసభలను విజయవంతం చెయ్యండి

**– గోవింద్ నాయక్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**పరిగి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణము పాల సీతాలికరణ కేంద్రంలో కామారెడ్డి లో జరుగే బంసెఫ్ 12 వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ కరపత్రాలు ఆవిష్కరించారు. భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులాధారిత జనగణన చేస్తామని చెప్పి చేపట్టకపోవడం ద్వారా ఓబీసీ, ఎస్సి, ఎస్టిలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈవీఎం మిషన్ ల విషయంలో మౌనం పాటించడం ద్వారా అవకతవకలు పాల్పడడం బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఒకదానిని ఒకటి సహకరించుకుంటున్నాయి కాబట్టి ఈవీఎంల ద్వారా ఓట్లు దొంగ్గ తనం జరుగుతున్నది అని ఈవీఎం మిషన్ లకు వ్యతిరేకంగా గత 15 సంవత్సరాలుగా బంసెఫ్ జాతీయ అధ్యక్షులు మన్యావర్ వామన్ మేశ్రం గారు నిరంతరం పోరాటం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, ఉపాధ్యక్షులు హరి నాయక్, రిటైర్డ్ టీచర్ చర్కసత్తయ్య, అంబేద్కర్ సంగం తాలూకా నాయకులు సాలెటి వెంకట్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల నాయకులు మూడవత్ రవీందర్ పాల్గొన్నారు.

## పెండింగ్ డి.ఎలను వెంటనే చెల్లించాలి

**– ఎస్‌టియు వికారాబాద్ జిల్లా ప్రధాన యం.డి షఫి**




**పరిగి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు పెండింగ్ డి.ఎ లను పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని ఎస్ టి యు యు వికారాబాద్ జిల్లా ప్రధాన యం.డి షఫి అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఎస్ టి యు టి ఎస్ రాష్ట్ర తృతీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ జిపిఎఫ్ బిల్లులు, సరెండర్ బిల్లులు, సప్లమెంటరీ బిల్లులు పెండింగులో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి నెల 700 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులను వెంటనే ప్రకటించి నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు కేజీబీవీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉపాధ్యాయులను, ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థుల ఉన్నతికై నూతనమైన పద్ధతిలో బోధించాలి

**– కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలయ్య**



**పరిగి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం సుల్తాన్పూర్ తాండ ప్రాథమిక పాఠశాలను శనివారం రూప్ కాన్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నోట్ పుస్తకాలను, పాఠ్యపుస్తకాలను, అలాగే విద్యార్థుల పురోగతిని సమీక్షించి వారి ఉన్నతి కొరకు నూతనమైన పద్ధతిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన అందించాలని, అదేవిధంగా వర్క్ షీట్ లను ఎప్పటికప్పుడు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చేయించాలని అన్నారు. విద్యార్థులు లాంగ్ ఆబ్సెంట్ కాకుండా ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి (పిటియం) పేరెంట్ టీచర్ మీటింగ్ ను పెట్టి విద్యార్థుల ప్రగతిని వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని, అదేవిధంగా వర్షాకాలంలో విద్యార్థులకు తగు సూచనలు చేయాలని విద్యార్థులను ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి. ఆర్. టి. యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచనల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిలాడిన శ్రీ సీతారామ స్వామి దేవాలయం





**యాలాల్ ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** శ్రావణమాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు పల్లకి సేవా కార్యక్రమం ఆకట్టుకున్న మహిళల దీప ఆరాధన వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటుపల్లి శ్రీ సీతారాముల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారం కలిసి రావడంతో భక్తులు రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా పల్లకి సేవ కార్యక్రమాలు భజన, మహిళలు దీపారాధనలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని ఎఫ్ ఎస్ గిరి పగిడిపల్లి పగిడిపల్లి గ్రామానికి చెందిన వారి సతీమణి వారి కుటుంబ సమ్మేళనంతో ప్రత్యేక పూజలునిర్వహించారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఈవో రాజేంద్రరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్రావు రాఘవేంద్రరావు హనుమంతురావు ఆలయ అర్చకుడు ఆదిరావు పంతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఇంటి దగ్గర గంజాయి మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**మోమిన్ పెట్ ఆగస్ట్ 23 (ప్రజాజ్యోతి) :** ఇంటి దగ్గర గంజాయి మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన; మోమిన్ పేటలో శనివారం చోటుచేసుకుంది ఎక్సైజ్ సిఐ సహదేవుడు తెలిపిన వివరాలుఇలా ఉన్నాయి మోమిన్ పెట్ గ్రామానికి చెందిన మహమ్మద్ పతే బాబా ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు విశ్వాసనీయ; సమాచారం మేరకు అతని ఇంటిపై సోదాలు చేయగా రెండు గంజాయి మొక్కలు పట్టుబడింది విషయమై అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి మొక్కలు సాగు చేసినట్లయితే ఎన్ డి పి ఎస్ యాక్టు ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించ బడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.రేఖ, సిబ్బంది నర్సింలు, రాజశేఖర్, జ్ఞానేశ్వర్, ఎలీషా, అనిలా, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మ్యాట్రెస్‌లను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 23(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ తాండా–1లోని ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారి సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 100 బెడ్లను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా విలువలకు పెద్దపీట వేసే ప్రయోజనంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరియు హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారు చేస్తున్న సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిఎండి దీపక్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీ, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ రవీందర్, సిఎస్ఆర్ ప్రొఫెషనల్ సైక్లిస్ట్ గ్రూప్ భీమ్ సింగ్ నాయక్, సిఎస్ఆర్ అడ్వైసర్ గడిలా ప్రవీణ్, వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, అడ్వకేట్ విజయ గోపాల్ రావు, హెడ్ మాస్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, మరియు స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, మహేష్ నాయక్, రోషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కబ్జాదారులకు అండగా రెవిన్యూ అధికారులు

**బిజెపి డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 23(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో గల సర్వేనెంబర్ 12 లో జరుగుతున్న కబ్జాలను తాసిల్దార్ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కి సంబంధించిన సర్వేనెంబర్ 12 లో సుమారు 4 ఎకరాల ప్రభుత్వ స్థలం అన్యకాంతం అయిందని గత నెల అనగా 16-07-2025 నాడు మా స్థానిక కార్పొరేటర్ గౌరవనీయులు రావుల శేషగిరి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ తాసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కానీ ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీన్నిబట్టి కబ్జాదారులు రెవెన్యూ అధికారులు కుంభకాయి వందల కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని అన్యకాంతం చేస్తున్నారా. వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం ఒక బడా బాబుగా చెప్పుకునే కబ్జాదారుడు కబ్జా చేశాడని ఆధారాలతో సహా మీకు ఇచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, ఆ స్థలంలో వెలిసిన టీ స్టాల్ మరియు కంటైనర్ మరియు కాంపౌండ్ వాల్ నిర్మించిన దానిని ఎందుకు తొలగించడం లేదు.ఎ డి సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి దాన్ని కాపాడడంలో మీకు గల ఇబ్బందులు ఏంటి. సరే, మేము కబ్జా జరిగిన స్థలం మీరు ప్రభుత్వ స్థలం కాదు అని అంటున్నారు అదే నిజం అనుకుందాం మరి సర్వేనెంబర్ 12 లో గల 4 ఎకరాల ప్రభుత్వ స్థలం ఎక్కడో చూయించండి.గత రెండు సంవత్సరాలుగా గతంలో ఉన్న ఎమ్మార్వో రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనేకమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వాళ్ళు పట్టించుకోలేదు కొత్తగా వచ్చిన తాసిల్దార్ కూడా వారి బాటలోనే నడుస్తున్నట్టు ఉన్నారు, కనుకనే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు రెవెన్యూ అధికారులు కబ్జాదారున్ని ప్రోత్సహిస్తున్నారా లేదా కబ్జాదారుడు రెవెన్యూ అధికారులను కంట్రోల్ చేస్తున్నారా అర్థం కాని పరిస్థితి ఉంది, కుత్బుల్లాపూర్ లో, ఇవేవీ కావు రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాయకులు మరియు గెలిచిన ఎమ్మెల్యే వీళ్లిద్దరిని ప్రోత్సహిస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది అని,దానికై మళ్లీ స్థానిక గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో మరొకసారి తాసిల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నాకు మరియు నియోజకవర్గ ప్రజలకు ఇప్పటికీ అర్థం కాని విషయం ఏమిటంటే పార్టీ హైట్రిక్ ఎమ్మెల్యేగా చెప్పుకుంటున్న కెపి వివేకానంద స్కూల్ పిల్లల సాక్షిగా కలెక్టర్ సాక్షిగా ఆర్డీవో సాక్షిగా అప్పుడు ఉన్న ఎమ్మార్వో సాక్షిగా ఆ స్థలంలో హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రభుత్వ స్థలం కాకపోతే ప్రైవేట్ స్థలంలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించారు ఎమ్మెల్యే చెప్పాలని కోరుకుంటున్నాం.

## కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు నిర్మాణ భూమిపూజ

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు**

**– రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం – 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం**



**నందిగామ, ఆగస్ట్ 23(ప్రజాజ్యోతి) :** పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొందూరు మండలంలో అవకాశం లభించింది. స్వయాన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో గతంలో ఇక్కడ శంకుస్థాపన చేశారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా నిర్మాణం కోసం తొలి భూమి పూజ కార్యక్రమాలను చేపట్టారు. వేద మంత్రాల సాక్షిగా పూజలు నిర్వహించారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి విడత కింద రాష్ట్రంలో 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రభుత్వం ప్రారంభించగా, రెండో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 26 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుంది. సుమారు రూ.200 కోట్ల నిధులతో త్వరలోనే స్కూల్ నిర్మాణ పనులు చేపట్టబోతున్నారు. 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు.

## పాలమూరు బిడ్డ సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – సురవరం మృతి పట్ల దిగ్భ్రాంతి**



**నందిగామ, ఆగస్ట్ 23(ప్రజాజ్యోతి) :** పాలమూరు ఉద్యమ బిడ్డ, కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి రాష్ట్రానికి తీరనిలోటు అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంతపం వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుంచే సామాజిక, రాజకీయ ఉద్యమాలపై ఆసక్తి కనబరిచారనీ విద్యార్థి దశలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఐలో చేరారనీ, ఆయన సీపీఐలో చాలా ఏళ్లు చురుకుగా పనిచేశారనీ క్రమంగా కీలక నేతగా ఎదిగారన్నారు. సుదీర్ఘ కాలం పాటు సీపీఐలో పలు హోదాల్లో పని చేసిన సురవరం.. 2012లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారనీ ఈ పదవిలో ఉన్నంతకాలం ప్రజా ఉద్యమాల బలోపేతానికి కృషి చేయడమే కాకుండా.. కార్మిక సంఘాల పోరాటాల్లో ముందు వరుసలో నడిచి, సమస్యల పరిష్కారం కోసం అప్పటి ప్రభుత్వాలను నిలదీశారనీ గుర్తు చేశారు. వామపక్ష శక్తులను ఏకం చేయడానికి కృషి చేశారనీ 1998, 1999 సంవత్సరాల్లో సురవరం సుధాకర్ రెడ్డి మానవ వనరుల అభివృద్ధి కమిటీ కింద పనిచేసే ఔషధ ధర నియంత్రణ ఉప కమిటీలో సభ్యునిగా ఉన్నారనీ అదే సమయంలో ఆయన ప్రభుత్వానికి చెందిన అనేక సలహా బృందాలలో కూడా కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఏర్పాటైన సలహా కార్యవర్గంలో తన అనుభవాన్ని పంచుకున్నారనీ సురవరం సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్టులు తీవ్ర విషాదంలో మునిగిపోయారనీ ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలుపుతున్నట్టు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.

## అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు.

శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు ఇంజనీరింగ్ అధికారులతో కలసి సమస్యలను వివరించి, త్వరితగతిన పనులను చేపట్టాలని, ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిథుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం ముగింపు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బషీరాబాద్, ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలోని కోర్వి చెడ్ (గని) గ్రామంలో ప్రతి సంవత్సరము శ్రావణమాసం శుభ సందర్భంగా గ్రామస్తులు శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రావణమాసం నెల రోజులు భజన కార్యక్రమం నిర్వహిస్తారు. కావున గ్రామస్తులు శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారం రోజు గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ప్రత్యేక పూజలోపాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్అజయ్ ప్రసాద్. బషీరాబాద్ మండల పార్టీ వర్క్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు. ఏఎంసీ డైరెక్టర్ హన్మంత్. మాజీ ఎంపీటీసీ హుల్లప్ప. మాజీ ఎంపీటీసీ వడ్డే శ్రీనివాస్. పూజారి రాములు. దుర్గాప్ప. హన్మంత్. లక్ష్మయ్య. నగేష్. గ్రామ పెద్దలు మహిళలు యువకులుతదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీరుస్తున్న హోప్ ఫౌండేషన్ కొండ విజయ్ కుమార్

**– 146 వారాల పాటు నిరంతర అన్నదానం..**





**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 23 (ప్రజాజ్యోతి):** ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్ప సేవ. చందానగర్ లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో అన్నదన కార్యక్రమం నిరంతరంగా చేస్తూ వస్తోంది.శనివారం, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 146వ వారాన్ని పూర్తి చేసుకుంది.ఈ ఒక్క రోజు సుమారు 2000 మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం చేశారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడం పట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. 'రోజంతా కష్టపడితేగానీ పూట గడవదు. కానీ ప్రతి వారం ఇక్కడ ఉచితంగా భోజనం దొరుకుతోంది. ఇది మాకు గొప్ప ఊరట' అని ఒక కూలీ భావోద్వేగంతో చెప్పారు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాల్లో హోప్ ఫౌండేషన్ ఒక 'ఆశ'నింపింది.ఈ కార్యక్రమంపై స్థానికులు కూడా ప్రశంసలు కురిపించారు. 'ఏ ఆర్భాటాలు లేకుండా, నిశ్శబ్దంగా తమ సేవలను కొనసాగిస్తున్న హోప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 23(ప్రజా జ్యోతి) :** పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు.

## ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇవ్వండి

**– ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్ల నిర్మాణం**

**– మహేశ్వరం నియోజకవర్గంలో పనుల జాతర**

**– మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్**



**మహేశ్వరం, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలో పడుతున్న ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ్టి నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పనుల జాతర – 2025లో ఇంకుడు గుంతలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు కేఎల్ఆర్.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు సహా మౌలిక సదుపాయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కిచ్చెన్న కోరారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2199 కోట్ల రూపాయల లక్ష పనులకు పైగా శ్రీకారం పనుల జాతరతో ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరుగుదల, గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ సహా వివిధ పనుల జాబితాను పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని... అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కోరారు.

## వినాయక మండపాలను విద్యుత్ వైర్లకు దూరంగా ఏర్పాటు చేయాలి

### సెస్ ఏఈ మధుకర్

తంగళ్ళపల్లి ఆగస్టు 23 :(ప్రజా జ్యోతి)



వినాయక మండప నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల సెస్ ఏఈ మధుకర్ తెలిపారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించే వినాయక మండపాలకు విద్యుత్ వైర్లు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు, వినాయక విగ్రహాలు తీసుకువచ్చేటప్పుడు మీకు మీరుగా విద్యుత్ వైర్లను పైకి ఎత్తవద్దని, అలా చేయడంవల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు, మా సెస్ సిబ్బంది పర్యవేక్షణలో తీసుకురావాలని కోరారు, మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకుని కరెంటు కనెక్షన్ పొందగలరని అన్నారు. విద్యుత్ వైర్లను ఎవరు మా సిబ్బంది సహాయం లేకుండా తగిలియ్యు వద్దని అన్నారు, అలా చేయడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. మండపాలను మాత్రం విద్యుత్ వైర్లకు దూరంగా ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

చొప్పదండి, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):



వినాయక నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి అగ్ని ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. శ్రీనివాసరెడ్డి కోరారు. మంటపాల వద్ద లైవ్ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయో లేదో పరిశీలించాలని, నిమజ్జన సమయంలోను విద్యుత్ వైర్ల విషయాలు జాగ్రత్త వహించాలని అన్నారు. మండపంలో అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలని, కరెంటు వైర్లు లూస్ కనెక్షన్ లేకుండా చూసుకోవాలన్నారు. గణేశుడు విగ్రహం చుట్టు సులువుగా మండే స్వభావం కలిగిన వస్తువులు లేకుండా చూడాలన్నారు. పండుగ రోజులలో చొప్పదండి ఫైర్ స్టేషన్ 8712699246, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 8712699247 నంబర్లలో టచ్ లో ఉండాలని తెలిపారు.

## మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

### – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 23:-( ప్రజా జ్యోతి )

పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్



లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో 2,000 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఇట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఆది దేవుడైన వినాయకుడిని మట్టితో తయారు చేసి పూజించటం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, మన ఆకాంక్షలు నెరవేరుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ కు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రాంచందర్, తహశీల్దార్ ఫారూక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుమతుల పేరిట ఆంక్షలు తగవు

### బిజెపి నేత సత్యనారాయణ

చొప్పదండి, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారిపై అనుమతులు తీసుకోవాలంటూ విధిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రభుత్వాలు హిందువుల ఐకమత్యంను దెబ్బతీయాలనే కుట్రతో పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని, వారి ఖర్చుతోనే ప్రభుత్వ నిబంధనలకు సంబందించిన ఫ్లెక్సిలు ప్రదర్శించుకోవాలని, విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. క్రమంగా హిందువులను వారి ఉత్సవాలు జరుపు కోకుండా దూరం చేసేవిధంగా చేయడాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేఖిస్తుందని ఆయన అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఆగస్టు 23,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణ చింతకుంట చెరువు వద్ద నిజామాబాద్ రోడ్డు నుండి చాకలి



ఐలమ్మ విగ్రహం వరకు 15 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం శ్రీ మడేలేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని సత్కరించిన రజక సంఘం కార్యవర్గ సభ్యులు.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, బాలే శంకర్, సమీండ్ల శ్రీనివాస్,పంబల రామ్ కుమార్,జంబర్తి రాజ్ కుమార్, బోడ్ల జగదీష్,రామ్మోహన్ రావు,చందా పృథ్వీ,కూతురు రాజేష్, దుమాల రాజ్ కుమార్,కొలగాని సత్యం,కోరే గంగమల్లు, జంబర్తి శంకర్,రజక సంఘం అధ్యక్షుడు రవి,ఉప అధ్యక్షులు రమేష్,కోశాధికారి చుక్క మహేష్, ఏవో శ్రీనివాస్, ఏఈ శరన్, టిపిఓ శ్రీకర్,టిఎంసి రజిత,నాయకులు, అధికారులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -23 (ప్రజా జ్యోతి)

మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పి మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్,



మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇప్పటి వరకు 18 అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థలకు 100 గజాల పరిధిలో ఎక్కడా కూడా టోబాకో, మద్యం విగ్రహాలు జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లాలో డ్రగ్స్ టెస్ట్ నిర్వహించేందుకు వీలుగా పోలీసు, ఎక్సైజ్ శాఖ వద్ద అవసరమైన మేర మూత్ర పరీక్ష కిట్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం షాపులు మూసి వేయాలని, దీనికి సంబంధించిన ఆదేశాలను వెంటనే జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం విక్రయాలు జర్గవద్దని అన్నారు. జిల్లాల ఎక్కడ కూడా గంజాయి సాగు జర్గకుండా పక్కా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సహాయాన్ని రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి కేసులలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు. జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా పిల్లలకు సిగరెట్ లిక్కర్ అమ్మకుండా చూడాలని, దీనిపై గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేయాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పి మహేష్ బి గీతే మాట్లాడుతూ జిల్లాకు గంజాయి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులు సమయంతో పని చేయాలని అన్నారు. జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికుల పై నిఘా పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డిఓ లు వెంకటేశ్వర్లు రాధాబాయి వ్యవసాయ శాఖ అధికారి ఆఫజలి బేగం డిఇఓ వినోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు ఎక్సైజ్ ఇరిగేషన్ లేబర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి వరంగల్ బహిరంగ సభను జయప్రదం చేయండి

### ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకుల పిలుపు

### ఆదివాసి హక్కులపై ముద్రించిన వరంగల్ సభ పోస్టర్ల విడుదలచేసిన ప్రజా సంఘాల నాయకులు

ఎన్టీపీసీ,(ప్రజాజ్యోతి), ఆగస్టు 23:

మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆదివాసి



హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్, పౌర హక్కుల సంఘం నాయకులు వినోద్ , రత్నకుమార్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రామగుండం కార్పొరేషన్ న్యూ పోరటపల్లి గ్రామంలో ఆదివాసి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సోయం జనార్ధన్ అధ్యక్షతన ఆపరేషన్ కాగార్ కు నిలిపివేయాలని ముద్రించిన వరంగల్ సభ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మధ్య భారతంలో అటవీ



సంపదను కాపాడుతున్న ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో చంపేయడం దారుణమన్నారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధం గా కేంద్రం వ్యవహరిస్తున్న తీరు అమానుష మన్నారు. ఆదివాసీల జీవించే హక్కును హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రజలు ప్రజా సంఘాల నాయకులు ముందుకు రావాలన్నారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఇంకా ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మేధావులు, బుద్ధి జీవులు, సంఘాల నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్ జిమ్మిడి అశోక్, ఆదివాసి సంఘం నాయకులు ఆత్రం చంద్రయ్య, ఆత్రం భూమయ్య, రమేష్, హరీష్ , నరసయ్య, చిట్టెం చీకటయ్య, పెద్దులు, భీమన్న, స్వామి, కుమార స్వామి, అనసూర్య, ఆత్రం నాగేష్, శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్,ఆగస్టు 23, (ప్రజాజ్యోతి)

జ్యోతి హైస్కూల్ %-% ఐఐటీ



అకాడమీ లో జాతీయ అంతరిక్ష దినోత్సవం (నేషనల్ స్పేస్ డే) ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ 23 ఆగస్టు 2023 రోజున చంద్రయాన్%-%3 విజయవంతమైన సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటాం అని అన్నారు. భారత్ ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా చంద్రుని దక్షిణ ధృవ ప్రాంతంలో అడుగుపెట్టి గొప్ప ఘనత సాధించిందని అన్నారు.ఈ విజయాన్ని సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు మనం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని, వారి కృషి మనకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.అంతరిక్ష పరిశోధన అనేది కేవలం రాకెట్లు, ఉపగ్రహాల గురించి మాత్రమే కాకుండా సాహసం, సృజనాత్మకత, కలలను నిజం చేసుకునే శక్తి అని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు డా. విక్రమ్ సారాభాయి, డా. అబ్దుల్ కలాం వంటి మహనీయ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని కృషి, క్రమశిక్షణతో ముందుకు



సాగాలని సూచించారు.ఈ సందర్భంలో విద్యార్థులు స్పేస్ మిషన్లపై ప్రసంగాలు, క్విజ్ పోటీలు, ఇస్రో విజయాలను చూపించే వీడియోలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.చివరగా విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా, ఆవిష్కర్తలుగా దేశ ప్రగతికి తోడ్పడతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఎక్కిన యువకుడు

గొల్లపల్లి, ఆగస్ట్ 23, ప్రజా జ్యోతి :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి గ్రామానికి చెందిన చెవుల మద్ది శేఖర్ భార్యాభర్తల మధ్య ఏర్పడిన విభేదాలకారణంగాశనివారంరోజున తన ఇంటి సమీపంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి ప్రాణాపాయం చర్యకు పాల్పడ్డాడు ఈ విషయం తెలుసుకున్న వెంటనే గొల్లపల్లి పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని శేఖర్‌తో పాటు అతని కుటుంబ సభ్యులతో మాట్లాడి



అతనిని నచ్చజెప్పి కాపాడి సురక్షితంగా క్రిందికి దించారుఈ సందర్భంగా గొల్లపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ, కుటుంబ సమస్యలను ఇలాంటి తీవ్ర నిర్ణయాలకు దారితీసేలా కాకుండా పరస్పరం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, ప్రజలు మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా సహనంతో ముందుకు సాగాలని సూచించారు.

## గుండు ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,ఆగస్టు 23,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణ చింత కుంట చెరువు వద్ద శ్రీ గుండు అభయ ఆంజనేయస్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్



కుమార్.అనంతరం శ్రీ గుండు అభయ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు పంబాల రాము కుమార్,అంకార్ సుధాకర్,సర్వ గంగాధర్, పరంకుషం క్రాంతి ఎమ్మెల్యేని శాలువా తో సత్కరించారు.

## నారీ ఆరోగ్యంకై మహిళా కాంగ్రెస్ కృషి

### నారి మహిళా ఆరోగ్య సంకల్పం లో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి

జగిత్యాల టౌన్, ఆగస్ట్23, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నారీ ఆరోగ్యం కై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మా వంతు కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీత రావు ల సూచనల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ ( సానిటరీ



న్యాప్ కిన్ ) కార్యక్రమం లో భాగంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాప్ కిన్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం, బాలికల రక్షణ దృష్ట్యా జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచితంగా శానిటరీ న్యాప్కిన్ పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మహిళలు మహిళలు, పిల్లలు సురక్షితంగా ఉండడం తో పాటు, క్యాన్సర్ మరియు రి ప్రోడక్టివ్ సమస్యలను నివారించడం రుతుక్రమ సమయంలో శుభ్రత పాటించడం ఆరోగ్యానికి చాలా ముఖ్యమని, ఇది ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుందన్నారు. ప్రతి మహిళా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఋతుక్రమం అనేది మహిళా శరీరంలో జరిగే ఒక సహజమైన మార్పు మాత్రమేనని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి , పట్టణ అధ్యక్షురాలు అనిత, జిల్లా వైస్ ప్రాసిడెంట్ సరిత, చిట్ల లత, రేణుక, పద్మ , జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అలియా గారు మరియు కాలేజ్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించునున్న మిషన్ భగీరథ కార్మికులు

నేలకొండపల్లి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం మండలం నేలకొండపల్లి.మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు.జీతాలు చెల్లించే వరకు నీటి సరఫరాను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా,నిలిపివేయనున్న మిషన్ భగీరథ కార్మికులు.గత 12 నెలలుగా





మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు మరియు మూడు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఖమ్మం జిల్లా మిషన్ భగీరథ కార్మికులు.నిన్నటి అర్ధరాత్రి నుండి విధులను బహిష్కరించాలని,నిర్ణయించారు.ఈనెల12న జరిగిన సమావేశంలో 20వ తేదీ లోపు,వేతనాలుచెల్లిస్తామని జిల్లా మిషన్ భగీరథ ఎస్.ఈ భాస్కర్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ,నేటి చర్చలలో వేతనాలపై ఎటువంటి హామీ ఇవ్వలేమని స్పష్టం చేశారు. అధికారుల,యాజమాన్యం, ఏజెన్సీ నిర్లక్ష్య ధోరణి కారణంగా జేఏసీ పిలుపుతో కార్మికులు నిన్నటి,అర్ధరాత్రి నుండి గత్యంతరం లేని స్థితిలో విధులను బహిష్కరించాలని నిర్ణయించుకోవడం జరిగింది.కావున పాలేరు గ్రామ ప్రజలు,పెద్దలు,అన్ని పార్టీల నాయకులు,సఖల జనులు,మా కార్మికుల బాధలను అర్థం చేసుకొని మాకు మీ మద్దతు ప్రకటించాలని కోరుకుంటూ.మీకు ఎల్లప్పుడూ దాహం తీర్చే మీ కార్మికులు.మనవి మీకు జరుగుతున్న అసౌర్యాన్ని మంచి మనస్సుతో మన్నించి మీ సహాయ సహకారాలు అందజేస్తారని ఆశిస్తున్నాము.అని వివరించారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి ఆగస్టు23(ప్రజా జ్యోతి):

పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాలలో బ్రహ్మకుమారి సమాజ సంఘ సేవ ఆధ్వర్యంలో,విశ్వబంధుత్వ దినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు



డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు కాపాడటం కోసం ఉపయోగపడుతుందని, రక్తదానం ప్రాణదానం అని, ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా ముందుకు వచ్చి,రక్త దానాలు చేస్తే సమాజంలో రక్తహీనత గా ఉన్నవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,తోట సుజలారాణి,దూదిపాల్ల రాంబాబు, బ్రహ్మకుమారి సభ్యులు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, దారా కృష్ణారావు,పెనుగొండ రమేష్ లు ఉన్నారు.

## రక్తదానంపై అవగాహన పెంచుకోవాలి: అకోజు సునీల్ కుమార్

భద్రాచలం, ఆగస్టు 23,ప్రజాజ్యోతి :

సమాజంలో రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు సహాయం చేయడానికి, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ ముఖ్య సలహాదారు అకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలంలో జరిగిన క్లబ్ సభ్యుల



సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్తదానం ఆవశ్యకత రక్తం అందక ఎంతో మంది రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను గమనించి ఆరు సంవత్సరాల క్రితం ప్రజా నాయకుడు అమరజీవి రావులపల్లి నాగభూషణం పేరుతో ఈ క్లబ్‌ను స్థాపించామని సునీల్ కుమార్ తెలిపారు. అప్పటి నుండి నేటి వరకు ఎంతో మంది పేద రోగులకు, అవసరమైన వారికి రక్తాన్ని అందించి సహాయం చేశామని చెప్పారు. రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా, గోదావరి వరదల సమయంలో సహాయక కార్యక్రమాలలో కూడా పాల్గొన్నామని, అనేక స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజల అభిమానంతో క్లబ్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కొత్త ఆర్గనైజర్ నియామకం ఈ సమావేశంలో రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నూతన ఆర్గనైజర్‌గా నానిపల్లి ప్రమోద్‌ను నియమించినట్లు అకోజు సునీల్ కుమార్ ప్రకటించారు. అనంతరం, నానిపల్లి ప్రమోద్‌కు కొత్త ఫోన్‌ను బహుకరించారు. యువకులు, విద్యావంతులు రక్తదానంపై అవగాహన పెంచుకుని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ రక్తం అందించి, రక్తదాతగా నిలవాలని ఆయన కోరారు. రక్తం అవసరమైనవారు రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నెంబర్ 9100137630 కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు చిట్టిమల్లు అనిల్ కుమార్, ఇమంది నాగేశ్వరరావు, బద్ది బాబి, నోముల రామిరెడ్డి, ప్రమోద్ పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మున్సిపాలిటీకి హోదా..?

**గణ చరిత్ర వైభవానికి గుర్తింపు ఇస్తారా..?**

**నేలకొండపల్లి వెనుకబాటుకు రాజకీయ కారణాలు..!**

**పదవుల పందేరంలో గుర్తింపు దక్కని నేలకొండపల్లి..?**

నేలకొండపల్లి, ప్రజా జ్యోతి:

ఖమ్మం జిల్లా కేంద్రానికి కేవలం 24 కిలోమీటర్ల దూరంలోని ఘన చరిత్ర కలిగిన నేలకొండపల్లి మండల కేంద్రం నేటికీ మున్సిపాలిటీకి అవకాశం ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ గానే కొనసాగుతున్నది పాలకులు మారినప్పటికీ అనుకున్న రీతిలో అభివృద్ధి జరగకపోవడం గుర్తింపు తగ్గకపోవడం విశేషం.

మండల కేంద్రం రెండు మూడు కిలోమీటర్ల దూరంలో పలు గ్రామాలు మున్సిపాలిటీకి అవకాశం ఉన్నప్పటికీ సర్పంచి ఎంపీటీసీ అనే



పదవుల పందేరంలో చరిత్ర కలిగిన నేలకొండపల్లి వెనుకబాటుకు గురవుతుందని నాడు అంతే జరిగింది నేడు అంతే జరుగుతోందని పలువురు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రానికి సమీపంలో అనాసాగరం కొత్త కొత్తూరు తిరుమలాపురం తండా అనంత నగర్ కోరట్ల గూడెం గ్రామాలు ఉన్నప్పటికీ మున్సిపాలిటీకి అవకాశమున్న ఆ దిశగా పాలకులకు మదిలో ఆలోచన ఉన్నప్పటికీ ఆచరణ సాధ్యం కావటం లేదని తెలుస్తోంది. మున్సిపాలిటీగా రూపాంతరం చెందితే కేంద్ర నిధులు కూడా వచ్చే అవకాశం ఉన్నదని మహనీయులు చరిత్ర కలిగిన నేలకొండపల్లి స్వరూపం పూర్తిగా మారే అవకాశం ఉందని పరిశీలకులు అంటుండగా కొందరు ద్వితీయ తృతీయ నేతల మదిలో మాత్రం అది లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా అవకాశం ఉన్నప్పటికీ నేలకొండపల్లి మున్సిపాలిటీగా రూపాంతరం చెందలేకపోతోంది. వనరులు ఉన్నాయి కానీ పాలకుల మదిలో మెదులుతున్న ఆ దిశగా అడుగులు పడటం లేదని తెలుస్తోంది.భక్త రామదాసు జన్మస్థలం బౌద్ధ క్షేత్రం నేలకొండపల్లిలోని చెరువులు పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నది ఒక వైపున ఖమ్మం కోదాడ ప్రధాన హైవే రహదారి నేల కొండపల్లి పరిసర ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వెంచర్లు మున్సిపాలిటీ కి తగిన వాతావరణం సదుపాయాలు ఉన్నాయని అధికారులు కొందరు అంచనా వేస్తున్నారు.

నేలకొండపల్లి చరిత్రను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తొలి విడతగా సుమారు రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు సమాచారం.నేలకొండపల్లి ప్రాంతానికి ఉన్న చారిత్రక నేపథ్యంలో మున్సిపాలిటీగా రూపాంతరం చెందాల్సిన అవసరం ఉన్నదని ప్రజలు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది చుట్టూ ఉన్న 12 కిలోమీటర్లను ప్రాతిపదికగా తీసుకొని ఆ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసిన సంగతి తెలిసిందే.

## కేపిఆర్ గౌతమ్ పాఠశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి, ఆగస్టు23(ప్రజా జ్యోతి):

పట్టణంలోని స్థానిక కేపిఆర్ గౌతమ్ పాఠశాల నందు విద్యార్థులకు అంతరిక్ష స్వరూపం,శాటిలైట్ విధానం, స్పేస్ స్టేషన్ నమూనా మొదలగు అంశాలపై అవగాహన శనివారం సదస్సు ఏర్పాటు చేశారు . భారత్ నిర్మిస్తున్నటువంటి భారతీయ అంతరిక్ష స్టేషన్ బి.ఏ.ఎస్ వర్కింగ్ నమూనాను పాఠశాల 9వ తరగతి విద్యార్థి భూక్య హనీష్ కుమార్ ప్రాజెక్ట్ రూపంలో ప్రదర్శించినారు. ఈ ప్రదర్శనలో అంతరిక్షంలో పరిశోధనలు చేస్తున్నటు వంటి స్పేస్ స్టేషన్ నమూనా ఏర్పాటు చేసి విద్యార్థులకు దానిపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు చిన్నతనం నుంచి అంతరిక్ష విషయాల పైన ఎంతో ఆసక్తి ఉండడం వలన దీనిపైన పరిశోధనలు మొదలు పెట్టానని, తద్వారానే ఈ ప్రాజెక్టుని రూపొందించినట్లు హనీష్ తెలిపారు.ప్రస్తుతం భారతదేశం తన సొంత స్పేస్ స్టేషన్ అంతరిక్షంలో నెలకొల్పడానికి అన్ని సన్నాహాలు చేస్తుందని,2028 వ సంవత్సరం కల్లా భారత్ కు అంతరిక్షంలో సొంత స్టేషన్ ఏర్పాటు జరగబో తుందని తద్వారా భారతదేశం తన సొంత శక్తితో అంతరిక్షంలో జరుగుతున్నటువంటి మార్పులు ,రహస్యాలు అదేవిధంగా ,సాటిలైట్ వ్యవస్థ భూగ్రహానికి ఏ రకంగా అనుసంధానం చేపడుతుంది దానివల్ల మానవాళికి మరిన్ని ప్రయోజనాలు ఎలా చేకూర్చాలి,అనే అంశాలపై సుదీర్ఘమైనటువంటి చర్చను విద్యార్థుల ముందు ఉంచాడు.ఈ మనవాళ్ళకి సైన్స్



అండ్ టెక్నాలజీ రాబోయే రోజుల్లో అత్యంత ముఖ్యమైన అంశంగా ఉండబోతుంది,కాబట్టి విద్యార్థులు దానిపైన ఎక్కువ ఆలోచన చేయవలసిన అవసరం ఉంది అని తెలిపాడు.ఈ నమూనా తయారు చేయడానికి తనకి సుమారు 2నెలల సమయం పట్టిందని తక్కువ ఖర్చుతో,మనం వాడి పారేసినటువంటి వస్తువులతో ఈ నమూనాన్ని తయారు చేసినట్లు తెలిపాడు. భవిష్యత్తులో తను ఇస్రోకి సేవలు అందించాలని ఆశపడుతున్నట్లు,దానికి అనుగుణంగా కావలసిన సమాచారాన్ని ,విషయాన్ని ,అర్హతను పెంచుకుంటు న్నట్లు తెలిపాడు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ప్రారంభించి, ఇటువంటి విద్యార్థి పాఠశాలలో ఉండడం మాకు ఎంతో గర్వకారణం,అని భవిష్యత్తులో భారత శాటిలైట్ మరియు అంతరిక్ష పరిశోధన సంస్థల్లోకి హనిష్ కుమార్ ఎదగాలని ఆకాంక్షించారు,దీని వెనక హనీష్ తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని,ఆర్థికంగా స్థితివంతులు కాకపోయినా కుమారుణ్ణి తనకు నచ్చిన రంగంలో ప్రోత్సహించడానికి స్తోమతకి మించి ఖర్చు పెడుతున్నట్లు, భవిష్యత్తులో ఈ దేశానికి సేవ చేస్తే చాలా సంతోషిస్తామని వారు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామాన్ని పరిశీలించిన డాక్టర్ మట్టా మధుబాబు

సత్తుపల్లి ఆగస్టు23(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని గంగారం గ్రామాన్ని సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం గ్రామ ప్రజల అభివృద్ధి ప్రదాత, ఆరాధ్య దైవం అయిన దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లు శనివారం గ్రామాన్ని పరిశీలిం



చారు. ప్రజలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో, ఆర్ డబ్ల్యుఎస్, పల్లె దావకానా పరిసర ప్రాంతాలను పరిశీలించినారు, కాళీ స్థలాలలో ఏమి చేస్తే బాగుంటుంది, ప్రజలకు ఏ విధంగా ఉపయోగకరంగా ఉండాలని సమాలోచన చేసినారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉపయోగపడటంలో ఏ విధంగా అయినా నా సహాయ సహకారాలు అందిస్తానని, గ్రామాభివృద్ధిలో ముందుంటానని తెలిపారు.

## ఉంజుపల్లిలో ఆరోగ్య శిబిరం

చర్ల, ఆగష్టు 23:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో శనివారం భద్రాచలం ఐ టిడిఏ పిఓ



రాహుల్ ఆదేశానుసారం ఉంజుపల్లి హాస్టల్లో డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరంలో జ్వరంతో బాధపడు తున్న వారి నుండి రక్తపరీక్షలు సేకరించి సాధారణ జ్వరంగా నిర్ధారించి వైద్యం అందించడం జరిగినది. జలుబు దగ్గు స్కిన్ ఎలర్జీ తో బాధపడుతున్న 15 మంది విద్యార్థులకు వైద్యం చేయటం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ఎవరికైనా జ్వరం లక్షణాలు కనపడగానే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని తెలియజేశారు.విద్యార్థులు చెడు అలవాట్లు నుండి దూరంగా ఉండాలి అని పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉంజుపల్లి హెచ్ ఎం విఘ్నేశ్వర రావు ,హెల్త్ సూపర్వైజర్ వెంకట రామ్ ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత,హాస్టల్ స్టాఫ్ సిస్టర్ మౌనిక పాల్గొన్నారు.

## సురవరం మృతి పార్టీకి తీరని లోటు

### సిపిఐ నాయకులు కల్లూరి, రావులపల్లి

భద్రాచలం టౌన్, ఆగష్టు 23(ప్రజాజ్యోతి)

సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ



జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా స్థానిక భద్రాచలం డివిజన్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, మీసాల భాస్కరరావు, కొండబాబు మహేష్, పందా సత్యానంద్, సాధనపల్లి సతీష్, కంభంమెట్టు శ్రీను రామారావు, ఉమా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

ఇల్లందు, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి:



ఇల్లందు కోర్టును శనివారం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ సందర్శించారు. ముందుగా ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. గత ఐదు నెలలుగా నిర్మాణంలో ఉన్న మరమ్మత్తులు పనులను పర్యవేక్షించి, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిదంగా పలు రికార్డులు పరిశీలించారు. ఇల్లందు కోర్టుకు కక్షిదారుల కొరకు న్యాయవాదుల కొరకు శౌచాలాయాలను ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు బార్




అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరు నరసయ్య, దంతాల ఆనంద్, ఎస్వి. నరసయ్య, పి. గోపీనాథ్, కె. నారాయణ, పి. బాలకృష్ణ, ఎస్. వెంకటేశ్వర్లు, బి. రవి కుమార్ నాయక్, ఎస్. సత్యనారాయణ దొర, ఎస్. బన్సీలాల్, ఏఓజె కిరణ్ కుమార్, జిల్లా కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 4లీటర్ల నాటు సారా పట్టివేత

### ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

టేకులపల్లి,ఆగష్టు 23,ప్రజాజ్యోతి:

ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు టేకులపల్లి మండలంలోని బోడు, సుక్కాలబోడు,



రేగులతండ, టేకులపల్లి, బొమ్మనపల్లి, సూర్యతండా, చంద్రుతండా గ్రామాలలో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించగా ధారావత్ నాగరాజు,గుగ్గిల రవి అను వ్యక్తుల వద్ద (04) లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని, వారిపై మీద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం సిబ్బంది రామక్రిష్ణ గౌడ్, వెంకట నారాయణ,సుమంత్, రమేష్ పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సురవరం చిత్రపటానికి ఘన నివాళి

ఆత్మకూర్ ఎం, ఆగస్టు 23,( ప్రజాజ్యోతి ): దివంగత సీనియర్ నేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు



కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా,నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని అన్నారు. బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆహోర్నిశలు ప్రజా పోరాటాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ముందు భాగంలో ఉండుటకు ఆయన తన వంతు కృషి అంటూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మార్పాక వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు సహాయ కార్యదర్శి ఎండి నయీం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## భవిత కేంద్రంలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### పాఠశాల పనితీరును సంతృప్తి వ్యక్తం చేశారు

### మెదక్ జిల్లా డీఈవో ప్రొఫెసర్ రాధా కిషన్

చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ అకస్మాత్తుగా శనివారం తనిఖీ చేశారు. అనంతరం డీఈవో తరగతి గదులకు వెళ్లి బోధన చేస్తున్న ఉపాధ్యాయుల పనితీరును అక్కడే కూర్చొని పరిశీలించారు. పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని, పాఠశాల స్కూల్ డైరెక్టర్ ను తీసుకొని వస్తానని చెప్పారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. తెలుగు, ఇంగ్లీష్ బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసుని మరింత సులభతధంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. పాఠశాల పనితీరును సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీయ సుల్తానా, రోజా ఉన్నారు.



# తక్షణం యూరియా సరఫరా చేయండి

మొదటిపేజీ తరువాయి..

ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ



ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్ఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

# యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా

మొదటిపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు– గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.








| Branch/Cadre | Vacancies* | Gender |
|---|---|---|
| Executive Branch {GS (X) / Hydro Cadre} | 57 (including 05 Hydro) | Men and Women (maximum of 06 Vacancies in GS (X) and 02 Vacancy in Hydro, for women) |
| Pilot | 24 | Men and Women (maximum of 03 vacancies for women) |
| Naval Air Operations Officer (Observers) | 20 | Men and Women (maximum of 03 vacancies for women) |
| Air Traffic Controller (ATC) | 20 | Men and Women |
| Logistics | 10 | Men and Women (maximum of 01 vacancy for women) |
| Naval Armament Inspectorate Cadre (NAIC) | 20 | Men and Women |
| Law | 02 | Men and Women |
| Education | 15 | Men and Women |
| Engineering Branch {General Service (GS)} | 36 | Men and Women (maximum of 05 vacancies for women) |
| Electrical Branch {General Service (GS)} | 40 | Men and Women (maximum of 06 vacancies for women) |
| Naval Constructor | 16 | Men and Women |
| Total | 260 | |




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967